నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 29 । అక్టోబర్ । 2024 । పేజీలు : 20



## తాగునీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు



6 లో



- ప్రైవేట్ ఆసుపత్రిలో ఇష్టారాజ్యంగా వైద్య చికిత్సలు
- గల్లీల్లో... ఇరుకు గదుల్లో, భవనాల్లో నిర్వహణ
- ప్రైవేట్ ఆసుపత్రుల్లో భద్రత డొల్ల!
- తనిఖీలు విస్మరించిన అధికారులు

# ఇష్టారాజ్యంగా ఆస్పత్రులు

ఉమ్మడి వరంగల్ బ్యూరో, అక్టోబర్ 28: ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ ఆసుప్ర తులు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి . రోగుల నుండి ఫీజులరూపంలో వేలకు వేలు పిండుతున్నాయి. ఇక ప్రైవేట్ ఆసుప్రతులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఇష్టా రాజ్యంగా వైద్య చికిత్సలు చేయడంతో ప్రాణాలు పోయిన రోగుల బంధువులు ఆసుపత్రుల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన సంఘటనలు ఉన్నాయి మిగతా 2లో..

## వరంగల్ ఆర్డీవోగా సత్యపాల్ రెడ్డి

జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆర్డీవో

2 లో



## ఆన్ లైన్ బెట్టింగ్ లో మోసపోయి ఇంజనీరింగ్ విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్య



2 లో

## అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



2 లో



## సమగ్ర వివరాలతో సర్వే జరగాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఉపయోగకరంగా మారే సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ తదితర అంశాల కు సంబందించిన వివరాలను సేకరించేందుకు జిల్లా లో కసరత్తు పూర్తి అయ్యిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబందించి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ రివ్యూ తీసుకున్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేను అధికారులు సమర్ధవంతం గా నిర్వహించాలన్నారు. సర్వే కోసం ప్రతీ 150 కుటుంబాలకు ఒక ఎన్యూమేరేటర్, డేటా ఆపరేటర్ ను నియమించామన్నారు. 10 మంది ఎన్యూమేరేటర్ లకు ఒక సూపరవైజర్, ప్రతీ మండలానికి 4 నోడల్ అధికారులు ఉంటారని, మండల నోడల్ అధికారులను మానటరింగ్ చేసేందుకు జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించే ప్రశ్నావళి ( ఫామ్ )కి అనుగుణంగా ప్రతీ కుటుంబ సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ తదితర అంశాల కు సంబందించిన పూర్తి వివరాలను ఫార్మాట్ లో పొందు పరచాలన్నారు . ఎన్యూమరేటర్, డేటా ఆపరేటర్ లు తీసుకున్న వివరాలను నోడల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎలాంటి పొరపాటులు లేకుండా సర్వే వివరాలు నమోదు అవుతున్నాయా లేదా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించే గడువు లోగ సర్వే పూర్తి అయ్యేలా ఎన్యూమారేటర్ లు, డేటా ఆపరేటర్ లు తగు శిక్షణ తీసుకోని సిద్ధం గా ఉండాలన్నారు .సమావేశం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, సుశీల, ఆర్డివో లు కొమురయ్య, వెంకన్న, కలెక్టరేట్ ఏవో మన్సూరి, అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ లో మోసపోయి

### ఇంజనీరింగ్ విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్య

వర్దన్నపేట.అక్టోబర్28(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామానికి చెందిన బత్తిని గణేష్ (22) మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెబిఆర్ ఇంజనీరింగ్ విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది ఇంజనీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతూ రాంపల్లిలో స్నేహితులతో కలిసి ఉంటున్న విద్యార్థి స్నేహితులు, బంధువుల వద్ద భారీగా 11లక్షలు అప్పులు చేసి ఆన్ లైన్ బెట్టింగ్ లో పెట్టి నష్టపోయిన విద్యార్థి అప్పులు తీర్చే మార్గం కానరాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ మార్చురీకి తరలించారు అనంతరం పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు

## వరంగల్ ఆర్డీవోగా సత్యపాల్ రెడ్డి

### జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆర్డీవో

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 28 ,మేజర్ న్యూస్: వరంగల్ ఆర్డీవో గా నియమితులైన సత్యపాల్ రెడ్డి సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతకు ముందు ములుగు ఆర్డీవో గా విధులు నిర్వహించిన సత్యపాల్ రెడ్డి వరంగల్ ఆర్ డి ఓ గా నియమితులయ్యారు.

# ఇష్టారాజ్యంగా ఆస్పత్రులు

మొదటి పేజీ తరువాయి..

ఇక నిర్వహణ గల్లీల్లో ఇరుకిరుకు భవనాల్లో యథేచ్ఛగా నిర్వహిస్తున్నారనే వ్యాఖ్య లు విస్తృతంగా వ్యక్తం అవుతున్నాయి. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే తక్షణ చర్యలు చేపట్టే అవకావం లేకుండాఉందని పలువురు పేర్కొంటున్నారు. కొన్ని ఆసుపత్రులు అయుర్వేద వైద్యులు, ఆర్ఎంపిల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. ఎమర్జెన్సీ విభాగాల్లో మెజార్టీ వైద్యులు ఆయుర్వేద వైద్యులేననే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అధికారుల తనిఖీల్లోనూ ఇదే అంశం బయటపడింది. తక్కువ వేతనాలకు పని చేస్తుండటంతో యాజమాన్యాలు కూడా వీరితోనే కాలం వెళ్లదీస్తున్నాయి. వరంగల్‌లో ఆర్ఎంపి క్లినిక్ ను నిర్వహిస్తుండగా అధికారులు తనిఖీ చేసి సీజ్ చేసిన సంఘటనలు ఉన్నాయి.

**నిబంధనలు గాలికి....**

సకల హంగులు కలిగిన విశాలమైన భవనాల్లో ఆసుప్రతులను ఏర్పాటు చేయా లి. గాలి, వెలుతురు ధారళంగా వచ్చే గదులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తీసుక రావడానికి, తరలించడానికి విశాలమైన రోడ్డు కలిగిన చోట ఉండాలి. అనుకోకుండా అగ్రి ప్రమాదం జరిగి నప్పుడు రోగులను వెంటనే సురక్షితంగా బయటకు తీసుక వచ్చే ఏర్పాట్లు ఉండాలి. ఆ సుప్రతి చుట్టూరా ఖాళీ స్థలం ఉండాలి. కానీ ఇవేవీ లేకుండానే ప్రైవేట్ ఆసుప్రతులు నిర్వహిస్తున్నారు. రద్దీ ప్రాంతాలలో ప్రధాన రోడ్ల ప్రక్కన , కాలనీల్లో 150 గజాల స్థలం దొరికితే చాలు. అందులో నాలుగైదు అంతస్థుల భవనం నిర్మించి ఆసుప్రతులు కొనసాగిస్తున్నారు. అ ద్దెకు దొరికినా సరే లీజు అగ్రిమెంట్ కుదుర్చు కొని ఏర్పాట్లు చేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

**మార్గ దర్శకాల పై పట్టింపేది...**

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ప్రతి ఆసప్రతికి ఫైర్ సేఫ్టీ అనుమతి తప్పని సరి. ఆసుప్రతి ఆవరణలో ఫైర్ ఇంజన్ చుట్టూ తిరిగే విధంగా రోడ్డు ఉండాలి. బహుళ అంతస్తుల భవనం ఎత్తును బట్టి రెండు గేట్లను ఏర్పాటు చేయాలి. ఏటా మాక్ డ్రిల్ నిర్వహించాలి. ఆసుప్రతి సిబ్బందికి ఫైర్ సేఫ్టీ పై అవగాహన కల్పించాలి.ఆసుప్రతి యాజమాన్యం ఒక్క బెడ్ తో చికిత్స అందించినా ఆ భవనానికి అగ్ని మాపక శాఖ నుంచి అనుమతి తీసుకోవా ల్సిందే. క్లినికల్ ఎ స్టాబ్లిష్మెంట్ అగ్నిమాపక శాఖ అ ధికారులు ఆసుప్రతిని తనిఖీ చేసి అన్ని సవ్యంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తరువాత నిరభ్యంతర పత్రం జారీ చేయాలి. 15 మీటర్ల కన్నా ఎక్కువ ఎత్తులో భవనం ఉంటే విధిగా జిహెచ్ఎంసి, ఆయా మున్సిపాలిటీల నుంచి భవన నిర్మాణ అనుమతులతో పాటు అక్యుపెన్సీ సర్టిఫికెట్ పొం దాలి అగ్నిమాపక శాఖ నుంచి ఎన్ఓసి తీసుకోవాలి. అంతేకాకుండా మూడు నెలలకోసారి అగ్నిమాపక సిబ్బంది సహాయంతో ఆసుప్రతిలో ఎవాక్యుయేషన్ డ్రిల్ అనగా ప్రమాదం జరిగినప్పుడు రోగులను బయటికి తరలించే ప్రక్రియ నిర్వహిం చాలి. వంట గది క్యాంటిన్ ఆసుపత్రి భవనంలో కాకుండా వేరే చోట ఏర్పాటు చేయాలని కానీ మెజార్టీ ఆసుప్రతులు సెల్లార్లలోనే వంట గదులు. భవనంలో అంతస్తుల వారిగా కంపార్ట్ మెంట్ ఏర్పాటు చేసి ఒక బ్లాక్ నుంచి మరో బ్లాక్ కు మంటలు వ్యాపించకుండా చూడాలి. ఆసుపత్రిలో వాడే గ్యాస్ నిల్వ చేయడంలో జాగ్రత వహించాలి. అత్యవసర ద్వారాలకు తాళాలు వేయకూడదు. ఎలక్రికల్ , ఏసి , ఇతర విద్యుత్ ఉపకరణాల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. కానీ ఉమ్మడి జిల్లాలో మాత్రం నిబంధనలు పట్టించడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారుల తీరు పై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 28, మేజర్ న్యూస్: అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ (కుడా) సమావేశ మందిరంలో హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ లతో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని డివిజన్లలోపలు పథకాల క్రింద కుడా, జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులు, ఎఫ్ డి ఆర్, ఫ్లడ్ డ్యామేజ్, పట్టణ ప్రగతి,గ్రీన్ ఫండ్స్, స్మార్ట్ సిటీ తో పాటు ఇతర నిధుల క్రింద 2023 జనవరి నుండి నేటి వరకు చేపట్టిన అభివృద్ధి పనుల్లో పుర్తయిన, కొనసాగుతున్న, అగ్రిమెంట్, టెండర్ ప్రక్రియ, మొదలుపెట్టాల్సిన, వివిధ పనుల పురోగతి, శానిటేషన్, జంక్షన్ల అభివృద్ధి, స్వచ్ఛదనం పచ్చదనం,భద్రకాళి బండ్ అభివృద్ధి, మాడా వీధులు, మంచినీటి సరఫరా, శానిటేషన్, వీధి దీపాలు తదితర అంశాలపై డివిజన్ల వారీగా ఆయా శాఖల అధికారులతో కూలంకషంగా సమీక్షించి సమర్ధంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్, ఎమ్మెల్యే నాయిని సమీక్షిస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో గల డివిజన్లకు గత జనవరి 2023 నుండి రూ. 66 కోట్ల 51 లక్షలతో 647 అభివృద్ధి పనులు మంజూరు కాగా ఇప్పటివరకు రూ. 19 కోట్ల 62 లక్షలతో 379 పనులు పుర్తయి, రూ. 13 కోట్ల 46 లక్షల 62 పనులు పురోగతిలో ఉన్నాయని, 32 పనులకు అగ్రిమెంట్ పూర్తయినాయని, 86 పనులకు వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఇంకను మిగిలి ఉన్న 85 పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా కుంటలను అభివృద్ధి చేయడంతో పాటు సెంట్రల్ మీడియన్లలో ప్లాంటేషన్, డివిజన్లలో చేపట్టిన, చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనులలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగొద్దని, టెండర్ ప్రక్రియ పూర్తయ్యి పనులు ప్రారంభించని గుత్తేదారులకు నోటీసులు జారీ చేసి తొలగించి ఇతర కాంట్రాక్టర్లచే పనులు చేయించాలని ఆదేశించారు. నిర్లక్ష్యాన్ని వీడి అంకిత భావంతో అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పక్షం రోజుల తర్వాత తిరిగి సమీక్షిస్తానన్నారు. ప్రత్యేక దృష్టి సాధించాలని సక్రమంగా పనిచేయని కార్మికులపై చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ప్రధాన రహదారులను వ్యాపారస్తులు ఆక్రమించుకోవడం వల్ల ట్రాఫిక్ కు, ప్రజా రవాణాకు ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా మున్సిపల్, రెవెన్యూ, ట్రాఫిక్ పోలీసు అధికారులు సమన్వయంతో ఇన్క్రోచ్మెంట్లను తొలగించాలన్నారు. నగరంలోని కాజీపేట, సోమిరెడ్డి, గోపాలపురం ప్రాంతాలలో తాగునీటి సక్రమంగా అందేలా చూడాలన్నారు. లీకేజీలను, అవసరమున్న చోట పైప్ లైన్ మరమ్మత్తులు ఎప్పటికప్పుడు మోటార్ల ఏర్పాటు, రిపైర్లు చేసి నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. కోతులు కుక్కల బెడదను తొలగించుటకు చర్యలు



తీసుకోవాలని తెలిపారు. నగరంలో నూతనంగా నిర్మిస్తున్న కమర్షియల్ కాంప్లెక్స్ లలో నిబంధనల ప్రకారం టాయిలెట్స్ పార్కింగ్ తప్పనిసరిగా ఉండేలా అధికారులు పరిశీలించాలన్నారు. శరవేగంగా పరినీతి చెందుతున్న నేపథ్యంలో నగరంలో పలు జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్స్, గోకుల్ పెగడపల్లి డబ్బాల జంక్షన్లో రోడ్ల విస్తరణ చేపట్టాలన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చిత్తశుద్ధితో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పారిశుధ్య వాహనాలను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసి చెత్త సేకరణకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. నగరంలోని రెండు మూడు ప్రాంతాల్లో నీటి సరఫరా లో ఉన్న లోటుపాట్లను గుర్తించి సక్రమంగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించుటకు నియమించిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లు క్రియాశీలంగా పనిచేయాలన్నారు. శాసనసభ్యుల సహకారంతో నగరంలో మరిన్ని జంక్షన్ లను అభివృద్ధి చేస్తామన్నారు.హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మా ట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా నగరంలోని సెంట్రల్ మీడియాన్లను సక్రమంగా నిర్వహించడంతో పాటు పలు ప్రాంతాల్లో పచ్చదనం పెంచుటకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. నగరంలో రోడ్లపై ఉన్న ఆక్రమణలను అధికారులు ముందస్తుగా వ్యాపారస్తులను తెలియజేసి తొలగించాలన్నారు. పారిశుధ్యం బాగుండాలని, నగరమంతా ఆహ్లాదకరమైన వాతావరణంలో సుందరంగా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు.కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు పథకాల కింద కొనసాగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు కోతుల కుక్కల బెడద నివారణకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటా మన్నారు .సమావేశంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, రాజయ్య, కుడాఈఈ భీమ్రావు, జిడబ్ల్యూఎంసీ, ఇరిగేషన్, కూడా, ట్రాఫిక్ పోలీస్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, హార్టికల్చర్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## నేడు బుగులోని జాతర వేలం పాటలు



రేగొండ, అక్టోబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని తిరుమల గిరి శివారు గుట్టల్లో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర వేలం పాటలు మంగళవారం నిర్వహించనున్నట్లు బుగులోని జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతరలో కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, లడ్డు పులిహోర, పుట్నాలు పేలాలు అమ్ముకొనుటకు వేలంపాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుమలగిరి గ్రామపంచాయతీ ఆవరణంలో ఉదయం 10 గంటలకు ఈ వేలంపాటలు నిర్వహిస్తామన్నారు. కొబ్బరికాయలు అమ్ముకొనుటకు 50,000 రూపాయలు, లడ్డు, ప్రసాదం అమ్ముకొనుటకు 50,000, పుట్నాలు, పేలాలు అమ్ముకొనుటకు 3000 రూపాయలు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని చైర్మన్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

## తప్పిపోయిన యువకుడి ఆచూకి లభ్యం



వర్ధన్నపేట .అక్టోబర్28(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన చొప్పరీ శ్రీ రామ్ అనే యువకుడు ఈనెల 25 న తప్పిపోగా తండ్రి రాజేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు . దీంతో కేసు నమోదు చేసిన ఎస్త్ను మెరుగు రాజు విచారణ చేస్తు ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు యువకుడు శ్రీ రామ్ తిరుపతిలోఅనుమానాస్పదంగా సంచరిస్తుండగా స్థానికంగా ఉన్న డ్రైవర్ గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా, అక్కడి పోలీసులు వర్ధన్నపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయడంతో తిరుపతికి వెళ్లగా యువకుడిని పోలీసులు తల్లి దండ్రులకుఅప్పగించారు. వర్ధన్నపేట పోలీసులు సకాలంలో స్పందించి తమ కుమారుడు ఆచూకీ లభించడానికీ కృషి చేసిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ



వరంగల్ క్రైం అక్టోబర్ 28 సూర్య న్యూస్: యువత వాహనాలు నడిపే క్రమంలో సంబంధించిన దస్తావేజులు అందుబాటులో ఉంచుకోవాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ సూచించారు. సోమవారం మేరా యువ భారత్ సంస్థ ద్వారా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఏవీవీ కాలేజీకి చెందిన 20 మంది యూత్ సభ్యులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జంక్షన్ లలో జంక్షన్ కి ఇద్దరు చొప్పున ట్రాఫిక్ సిబ్బందితో కలిపి జంక్షన్ల వద్ద ప్లకారడ్స్ పట్టుకొని వాహనదారులకు ట్రాఫిక్ నియమాల మీద అవగాహన కల్పించడం జరిగింది. ఇంటి సభ్యులు, సన్నిహితులు స్నేహితులు ట్రాఫిక్ పై అవగాహన పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మై భారత్ డిస్టిక్ యూత్ ఆఫీసర్ చింతాల అన్వేష్, ఏవీవీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, మరియు వరంగల్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి



## బిఆర్ఎస్ నేతల డిమాండ్

నెక్కొండ,అక్టోబర్ 28: పెరుగుతున్న జనాభా అవసరాలకు నెక్కొండ మండల కేంద్రంలో సివిల్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని నెక్కొండ మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండలో ఆ పార్టీ నాయకులు సోమవారం విలేకరుల సమావేశంలోమాట్లాడారు.నర్సంపేట నియోజకవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హెల్త్ హబ్ గా తయారు చేయడం జరిగిందన్నారు.అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారన్నారు. అదేవిధంగా నెక్కొండ మండలానికి కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేత ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదనీ,అదేవిదంగా నర్సంపేట లో ఉన్న సివిల్ హాస్పిటల్ వర్ధన్నపేటకు తరలిస్తున్నారని సమాచారం తమకు ఉందన్నారు. ఇప్పుడున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నెక్కొండలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు .నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే నెక్కొండ మండల ప్రజల తో పాటు చుట్టూ పక్క మండలాల పరిసర గ్రామాల పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి వీలుగా ఉంటుందని, కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మీద దృష్టి పెట్టక కేవలం ప్రతిపక్ష నాయకులను ,కార్యకర్తలను అణచివేయాలని చూస్తున్నదన్నారు. ఈ ప్రయత్నాన్ని తమ పార్టీ సంఘటితంగా ఎదుర్కొంటుందన్నారు.నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయకపోతే ఈ దీపావళి పండగ తరువాత మండల వ్యాప్తంగా తమ పార్టీ తరుపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు,ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసి సరోజ హరికిషన్ నాయక్,సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,నాయకులు గాదె భద్రయ్య,కారింగుల సురేష్ గౌడ,వాగ్య నాయక్,లింగ్య,తోట సాంబయ్య,బొల్లెబోయిన విరస్వామి,పట్టణ మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,దాసరి శ్రీనివాస్, మాతంగి రాజు, ఖలీల్, సూరయ్య, నవీన్,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా సురేష్



చెన్నారావుపేట అక్టోబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శిగా లింగాపురం గ్రామానికి చెందిన నమిండ్ల సురేష్ ను నియమించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ లు లింగాపురం గ్రామానికి చెందిన నమిండ్ల సురేష్ ను డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని సోమవారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పై నమ్మకంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నియమిం చినందుకు రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కమిటిల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజవీరు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట్ట యాదగిరి, డివిజన్ కన్వీనర్ బొట్ల పవన్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు సింగారపు సునీల్, నల్లబెల్లి అధ్యక్షులు భాస్కర్, తీగల అశోక్, మేఘం, తదితరులు పాల్గొన్నారు.



### నవంబర్ 4న మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని

## జయప్రదం చేయండి: మాదిగ జేఏసి

వర్ధన్నపేట.అక్టోబర్28(మేజర్ న్యూస్ సూర్య);పార్టీలకు సంఘాలకు అతీతంగా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం సదస్సును మాదిగ జాతి బిడ్డలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మాదిగ జేఏసి నాయకులు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 1న ఏబిసిడి వర్గీకరణ పై పార్లమెంట్లో తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రం ఏబిసిడి వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. వర్గీకరణ సాధించుకోవడం కోసం మాదిగలు, మాదిగ ఉప కులాలు అందరూ పెద్ద సంఖ్యలో ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేయవలసిన అవసరం ఉందన్నారు. మాల సామాజిక వర్గం ఒత్తిడికి లోను కాకుండా రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాలో ఉన్న ఉద్యోగులు మేధావులు వివిధ పార్టీల నాయకులు యువకులు ప్రజా సంఘాలు , అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తుళ్ళ కుమారస్వామి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, జన్ను రాములు జేఏసీ నాయకులు, జన్ను నరసయ్య తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వల్లందాస్ కుమార్ ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి, మారేపల్లి ఎల్లయ్య జేఏసీ నాయకులు, కొండేటి శ్రీనివాస్ టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి, మల్లెపాక చంద్రమౌళి ప్రజా పార్టీ అధ్యక్షులు, చంద్రమౌళి ఎమ్మార్పీఎస్ నాయకులు , మంద అమరేందర్ బిజెపి నాయకులు, మరుపట్ల వేణు టిఆర్ఎస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు, మరుపట్ల బాబు ,మరుపట్ల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

### ప్రభుత్వ రెవెన్యూ పెంచేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి

### ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

### మైనింగ్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు , కలెక్టర్ సత్య శారద



వర్ధన్నపేట అక్టోబర్ 28(మేజర్ న్యూస్ సూర్య); వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యశారదా అధ్యక్షతన ఇసుక సమస్యల పై వర్ధన్నపేట నియోజక తహసీల్దార్లు, మైనింగ్ అధికారి ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలోని అక్రమ ఇసుక రవాణాను అరికట్టి ప్రభుత్వ రెవెన్యూ పెంచేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు ఈ సందర్భంగా నియోజక వర్గ అభివృధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సివో రాం రెడ్డి , ఇరిగేషన్, రెవిన్యూ, పంచాయతీ రాజ్, మైనింగ్, పోలీస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ ఇండియా క్యాంపస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ (28 ): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని పున్నెల్ గ్రామ సమీపంలోని మిషన్ ఇండియా క్యాంపస్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ క్రిస్టిన్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధన్నపేట నియో జకవర్గ పాస్టర్స్ ఐక్యవేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే ఐపీఎస్ కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యుల కోరిన విధంగా ఆయా మండలాల ప్రాంతాలలో చర్చిలకు నా సిడిఎఫ్ నిధుల నుంచి విధులు కేటాయించి అలాగే మీ సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు..

## కృష్ణమూర్తి పార్ధవ దేహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే నాగరాజు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ (28 ): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని నందనం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దోనికేన కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనంతరం అదే గ్రామానికీ చెందిన పిట్టల సాయిలు ఇటీవల మరణించగా నేడు వారి దశదిన కార్యక్రమం పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి సంపత్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు

పర్వతగిరి (అక్టోబర్ 28) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన వర్కాల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం రోజున మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు శ్రీనివాస్ బొక్కల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## సిసి రోడ్ల పనులు ప్రారంభం

పర్వతగిరి (అక్టోబర్ 28 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలం ఏబి తండ గ్రామం లోని చాంప్లా తండాలో సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు..శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సిడిఎఫ్ నిధులతో మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించి శ్రీనివాస నాయక్ మాట్లాడినారు.ప్రజా ప్రభుత్వంలో మారుమూల తండాలకు సిసి రోడ్లు బీటీ రోడ్డు ఇతర సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో హరిజన గిరిజన తండాలు హరిజనవాడ లకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. గత ప్రభుత్వం మాటలు చెప్పినది తప్ప అభివృద్ధి పనులు శూన్యమని శ్రీనివాస్ నాయక్ అన్నారు. గత ప్రభుత్వంలో ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు తప్ప నిధులను కేటాయించలేదని అన్నారు. ప్రజా సంక్షేమ కోసం మా నాయకుడు వద్దన్నపేట శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబి తాండ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలుతి రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కిషన్ నాయక్, రమేష్ నాయక్ శ్రీనివాస్, జడ్పీ కో ఆప్షన్ మాజీ ఖ్రిసర్వర్,చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్,ధూప తండా గ్రామపంచాయతీ అధ్యక్షుడు తిరుపతి, నాయక్ మోహన్ నాయక్, వీరితోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతిపత్రం అందించిన టిపియూఎస్ నాయకులు

చెన్నారావుపేట అక్టోబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): నవంబర్ 5న వరం గల్ జిల్లా కలెక్టరేట్ వద్ద, నవంబర్ 23న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టిపియూఎస్ జిల్లా నాయకులు వెంకటరమణ, సతీష్, బాలాజీ రావులు కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం (టిపియూఎస్ ) రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు పెండింగ్ లో ఉన్న డిఏలు, మెడికల్, ఇతరబిల్లులు, పిఆర్సీలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్)చెన్నారావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ ఫణికుమార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) వరం గల్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటరమణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్, జిల్లా గౌరవాధ్యక్షులు పిన్నింటి బాలాజీ రావు, చెన్నారావుపేట మండల బాధ్యులు తంగళ్ళపల్లి రమణయ్య, హంస రామకృష్ణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటరమణ మాట్లాడుతూ ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిజాయితీతో, నిబద్ధతతో పని చేస్తున్న టిపియూఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర శాఖ ఇచ్చిన ధర్మాగ్రహ దీక్ష పిలుపును అందుకుని ఈ నెల 22వ తేదీన అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశామని సోమవారం అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించామని, నవంబర్ 5వ తేదీన వరంగల్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాలలో ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, అలాగే నవంబర్ 23 న జరిగే చలో ఇందిరాపార్క్ రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్ మాట్లాడుతూ ఐదు డిఏలు పెండింగ్ లో ఉంటే కేవలం ఒక్కటి మాత్రమే ఇవ్వడం సరికాదని, వెంటనే మిగతా నాలుగు డిఏలను కూడా విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు పిన్నింటి బాలాజీ రావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని రాతపూర్వకంగా మేనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వం పది నెలలైనా ఒక్క ఆర్థికపరమైన అంశాన్ని పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. వెంటనే పిఆర్సీ రిపోర్టు తెప్పించి అమలు చేయాలని, హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో అమలయ్యేలా ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . టిపియూఎస్ నాయకులు వెంకటరమణ, సతీష్, బాలాజీ రావు, రమణయ్య, రామకృష్ణులు చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్ తో పాటు ఎంపీడీవో శ్రీవాణి, ఎంఈఓ బి.సరళలను కలిసి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే జిల్లా, రాష్ట్రస్థాయి ధర్మాగ్రహ దీక్ష కరపత్రాలను, గోడపత్రికలను అందజేశారు. పలు పాఠశాలల్లో కరపత్రాలను, గోడపత్రికలను అందజేసి ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.



# సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్28,మేజర్ న్యూస్(సూర్య): సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలనికలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్నా దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సమాచారం అందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గార్ల మండలం,పుట్టకోటబజార్ కు చెందిన మోతుకూరి స్వరూపారాణి, తాను కొనుగోలు చేసిన ఇంటిని గ్రామపంచాయతీ రికార్డులోకి నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.కేసముద్రం మండలం, బెరివాడ గ్రామానికి చెందిన, బానోతు పద్మ తనకు రుణమాఫీ కాలేదని, రుణమాఫీ చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు.నెల్లికుదురు మండలం, శ్రీరామగిరి గ్రామం కు చెందిన, ప్రశాంత్, నరేష్, కృష్ణ, ప్రవీణ్, వాస్తవ్యులు యూపీఎస్సీ స్కూల్ కి ప్రహరీ గోడ నిర్మాణం, మౌలిక వసతులు కల్పించాలని దరఖాస్తు చేశారు.కురవి మండలం, సుదనపల్లి కి చెందిన వై.చంద్రకళ, తనకు గృహజ్యోతి పథకం గ్యాస్ సబ్సిడీ రావడంలేదని పథకం అమలకు దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రంకు చెందిన, మహమ్మద్ సర్వర్ ఖాన్, ఆసరా పెన్షన్ పథకం ద్వారా నూతన వృద్ధాప్య పెన్షన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారు. పెద్దవంగర మండలం పోచంపల్లికి చెందిన, కోటగిరి రజిత, తన భర్త ఫీల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ చనిపోయారని, ఆ ఉద్యోగం ఇప్పించుటకూ, దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రంకు చెందిన పొనుగంటి విష్ణువర్ధన్, అమీనాపురం గ్రామంలో రేషన్ డీలర్ ను నియమించాలని, అంతర్గత రోడ్ల మరమ్మతులు, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రతి గ్రామంలో విలేజ్ లీగల్ సెల్ ఏర్పాటు చేయాలనీ,



కేసముద్రంలో ప్రభుత్వ స్థలాలను పరిరక్షణకై బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో దరఖాస్తు చేశారు.నెల్లికుదురు మండలం, వావిలాల గ్రామంకు చెందిన గోగుల సోమలింగమ్మ, తనకు బోదకాలు ఉందని పెన్షన్ ఇప్పించుటకు దరఖాస్తు చేసుకున్నారు. తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు ( 91) వచ్చాయని, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల



అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి,డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఆర్అండ్బి ఈఈ బీమ్లా నాయక్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, డిహెచ్ఓ మరియన్న, జిల్లా మైన్స్ అధికారి వెంకటరమణ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి, ప్రావిణ్య,

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రావిణ్య

ధర్మసాగర్ అక్టోబర్, 28 (మేజర్ న్యూస్ ): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం వర్షాకాలం సీజన్లో రైతుల నుండి ధాన్యం కొనుగోలుకై చేసిన కేంద్రాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. సన్న, దొడ్డు రకం ధాన్యాలు కొనుగోలుకు ఏర్పాటుచేసిన రెండు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకు సరిపోను బస్తాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దొడ్డు,సన్న రకాల ధాన్యం వస్తుందని, తేమ శాతాన్ని పరిశీలిస్తున్నారా అని, ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉందా, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారా, ధాన్యాన్ని సరిగ్గా క్లీనింగ్ చేస్తున్నారా అని అధికారులను, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, టెంటు, తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల కు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి రాజేష, డిపిఎం అనిల్ కుమార్, ఏపీఎం అనిత,లతో పాటు రైతులు పాల్గొన్నారు.



# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 28 మేజర్ న్యూస్:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలపై స్పందిస్తూ వారికి సత్వర పరిష్కారాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా సమస్యల విజ్ఞాపనలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆత్మీయంగా మాట్లాడుతూ, మీ పేరేంటి, ఏ మండలం, సమస్య ఏంటి చెప్పండి అంటూ ప్రాథమిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా స్వీకరించి, వాటికి తగిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యల దరఖాస్తులు కొన్నికాటారం గ్రామం, మండలానికి చెందిన పయ్యావుల పర్వతాలు తనకు 30 గేదెలు ఉన్నాయని వాటి సంరక్షణకు ఉపాధి హామీ పథకం కింద క్యాటిల్ షెల్టర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నానని, ఏపీఓ అంచనాలు తయారుచేసి పిడి కార్యాలయానికి పంపించారని ఇంతవరకు మంజూరు కాలేదని తనకు ఉపాధి హామీ పథకంలో కాటిల్ షెల్టర్ మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ చర్యలు నిమిత్తం డిఆర్డీఓకు ఎండార్స్మెంట్ చేశారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సెక్యూరిటి, పేషేంట్ కేర్ , శానిటేషన్ సిబ్బంది రెండు నెలలుగా వేతనం సరిగా రావడం లేదని, నెల వేతనం 15 వేలు కాగా 11 వేలు మాత్రమే ఇస్తున్నారని ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ కటింగ్స్ అడిగితే సరైన సమాధానం ఇవ్వడం లేదని, గత రెండు సంవత్సరాలు నుండి





ఒకటే యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ఐడి కారడ్స్ ఇవ్వడం లేదని, యూనిఫామ్ కొరకు తమ నుండి 4200 వసూలు చేసి ఒకటే ఇచ్చారని క్రమం తప్పక ప్రతి నెల వేతనాలు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ చర్యలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఎండార్స్మెంట్ చేశారు.మహదేవపూర్ మండలం, అంబటిపల్లి గ్రామానికి చెందిన పత్తి బుచ్చయ్య 2023 సంవత్సరం వరకు గ్రామ రెవెన్యూ సహాయకులుగా మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించానని వీఆర్వోలకు పదోన్నతులు కల్పనలో భాగంగా తనకు చైన్ మెన్ పదోన్నతి కల్పిస్తూ ఆర్డిఓ కార్యాలయం భూపాలపల్లి నియమించారని తాను దివ్యాంగ్గుడనని, 80 సంవత్సరాలు.పై బడిన వయోవృద్ధురాలైన తల్లి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుఃదని, తన ఆరోగ్య సంరక్షణ బాధ్యత తనపై ఉందని 50 కిలోమీటర్ల దూరం నుంచి రావడం, పోవడం చాలా ఇబ్బందిగా ఉందని తన పరిస్థితిని పరిశీలించి మహాదేవపూర్ లేదా పలిమేల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటేషన్ కానీ బదిలీ కానీ చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ చర్యలు నిమిత్తం కలెక్టరేట్ ఏఓకు ఎండార్స్మెంట్ చేశారు.తాడిచర్ల గ్రామానికి చెందిన సోనా మరికొందరు తాడిచర్ల గ్రామంలో టీఎస్ జెన్కో 2010లో 49 ఇండ్లు తీసుకున్నదని వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద గత రెండు సంవత్సరాల క్రితం పరిహారం ఇచ్చారని కానీ మైనర్, మేజర్ పిల్లలకు పరిహారం ఇంకనూ ఇవ్వలేదని నష్టపరిహారం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును చర్యలు నిమిత్తం కాటారం సబ్ కలెక్టర్ సబ్ కలెక్టర్ కు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిననూతన తహశీల్దార్

మంగపేట, అక్టోబర్ 28 సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండల నూతన తహసీల్దార్ తోట రవీందర్ సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిటి జబ్బురు మల్లేశ్వర రావు, సీనియర్ అసిస్టెంట్ పార్థసారథి, ఆర్ ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు కర్రి నర్సింహ మూర్తి, విష్ణు, కర్రి నాగరాజు, సమ్మక్క, విఆర్ ఏ బోడ మాధవి, రికార్డు అసిస్టెంట్స్ తాండ్ర కౌసల్య, ఉల్లి జ్యోతి, తీగల రాణి తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సేవలందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 28, మేజర్ న్యూస్: ఆరోగ్య కేంద్రాలలో కనీస ప్రమాణాలను పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ నాణ్యత ప్రమాణాల కల్పన పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మెడికల్ ఆఫీసర్లతో కలెక్టర్ సమీక్షా మరియు శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రా లు, ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాలు గుర్తింపు లభించాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తాగునీటి సౌకర్యంతో పాటు విద్యుత్, భవనాల మరమ్మతు పనులు, టాయిలెట్స్, తదితర వసతుల కల్పనకు సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 బస్తీ దవాఖానాలలో, 10 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లు, సిహెచ్ సి కమలాపూర్ లను ఈ సర్టిఫికేషన్ కోసం అభివృద్ధి చేయాలని చెప్పారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. లలితాదేవి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ్ కుమార్, టీఎస్ఎంఐడిసి అధికారులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు



### జాతీయ రహదారిపై కాళీ బిందెలతో రాస్తారోకో

రాయపర్తి. అక్టోబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): గుక్కెడు తాగు నీళ్ల కోసం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించిన సంఘటన సోమవారం మండల కేంద్ర శివారులోని కెసిఆర్ కాలనీ (డబుల్ బెడ్ రూమ్ గృహాల సముదాయం) లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్ర పరిధిలోని కేసీఆర్ కాలనీకి గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ జలాల సరఫరా నిలిచిపోయిందన్నారు. తాము కొన్ని నెలలుగా తాగునీటి కోసం తండ్లాడుతుంటే గ్రామపంచాయతీ ఉద్యోగులు కూడా తమ ఆవేదనను అర్థం చేసుకోకుండా ఇష్టారీతిన మాట్లాడుతుండడంతో ఏం చేయాలో తోచక ఖాళీ బిందెలతో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించినట్లు తెలిపారు. కెసిఆర్ కాలనీ వాసులకు తాగునీరు సరఫరా చేయాలని తాము గ్రామపంచాయతీ ఉద్యోగులు, సిబ్బందికి ఎన్ని మార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే తమ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

లేనిపక్షంలో కాలనీవాసులంతా కలిసికట్టుగా జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. ఆందోళనలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# తండాలోవిద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచిన ఘనత లింగమూర్తిదే

### మండల విద్యాశాఖ అధికారి రాందాస్

### లింగమూర్తిని సత్కరించిన గ్రామయూత్ సభ్యులు



నెల్లికుదురు అక్టోబర్ 28 మేజర్ న్యూస్(సూర్య): తండాలోని గౌట్ జి ఎన్ టి ప్రైమరీపాఠశాలలో విద్యార్థులఉత్తీర్ణత శాతాన్నినాలుగు నుంచి 100% పెంచిన ఘనతఉపాధ్యాయుడు లింగమూర్తిదని మండల విద్యాశాఖ అధికారిరాందాస్ అన్నారు. సోమవారం మండలంలోని జామ తండాప్రభుత్వజి ఎన్టి ప్రైమరీ పాఠశాలలో గతకొన్నిసంవత్సరాలుగా విధులునిర్వహిస్తున్నఉపాధ్యాయుడు పండుల లింగమూర్తి ఇటీవల బదిలీలు జరగడంతో వీడుకోలు సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రస్తుత ప్రధానో పాధ్యాయురాలు అనూష అధ్యక్షతన గ్రామ యూత్ సభ్యులుఉపాధ్యాయులు లింగమూర్తికిఘనంగా వీడ్కోలుసన్మానం నిర్వహించి ,శాలువాకప్పిసత్కరించారు.అదేవిధంగాజామ తండాను అభివృద్ధి దిశలో పనులు కొనసాగించిన పంచాయతీ కార్యదర్శి గడ్డిఅశోక్ బదిలీకావడంతో గ్రామ యూత్సభ్యులు శాలు వాకప్పిసన్మానించారు.అనంతరం ఎంఈఓ తో కలిసిమాజీ సర్పంచ్ మౌనిక శ్రీనివాస్ మాట్లాడుతూ తండాను విద్యలోనూ అభివృద్ధి పనులలోనూకనీవిని ఎరుగని రీతిలో ముందుకు తీసుకువచ్చారని, పాఠశాలలో ఉత్తీర్ణతశాతంపెంచడానికిపిల్లలతల్లిదండ్రులకుచదువుపైసమాజంలో ఎదిగే రీతిపై అవగాహన కల్పించిఉత్తీర్ణత శాతాన్నిపెంచారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో మునిగలవీడు కాంప్లెక్స్ హెచ్ఎంస్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుగులోతు మంగమ్మ,ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి శోభారాణి, ఉపాధ్యా యులురాజన్న, వెంకన్న, అనూష, సుధాకర్ ,ఫణిందర్, స్వామి,చైతన్య,అంగన్వాడి టీచర్లు, గ్రామ యూత్ సభ్యులుసోమన్న, సుమన్, సురేష్, రమేష్, సైదులు, వెంకన్న,బొజ్జ, బీమా, దయాకర్, లోకేష్, రాజేష్, మురళి, బిక్షపతి, వీరు, లకుపతి,తదితరులు పాల్గొన్నారు.

# 30న వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

### అతిథులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన కమిటీ సభ్యులు

వర్ధన్నపేట, 28అక్టోబర్(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా )కార్యాలయాన్ని ఈ నెల 30న ప్రారంభించనున్నట్లు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం హన్మకొండలో స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇండస్ట్రీయల్ బోర్డు మాజీ డైరెక్టర్ ఈగ మల్లేశం, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్,ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు,మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్,వన్నాల శ్రీరాములు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బీజేపీ గంట రవికుమార్,







తదితరులను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, ట్రెజరరీ పిట్టల భాస్కర్, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,ప్రచార సమన్వయకర్త పసునూరి మురళి,కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 28 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల తహసీల్దార్, ఎంపిడిఓ లతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన



ప్రజల నుండి 40 దరఖాస్తులను అదనపు కలెక్టర్లు రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి స్వీకరించి తక్షణ పరిష్కారానికి



చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదు లను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై




పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో ఆర్డిఓ కె సత్యపాల్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి అక్టోబర్28 మేజర్ న్యూస్(సూర్య): జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,జెడ్పి సీఈవో రామ్ రెడ్డి,ఎల్ డి ఎం రాజు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 109 రాగా అందులో రెవెన్యూ 50 దరఖాస్తులు రాగా,జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖకి 7 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.అలాగే వివిధ శాఖలకు సం





బంధించిన దరఖాస్తులు కూడ వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశించినైనది.ప్రజావాణి దరఖాస్తులు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉన్న అధికారులు స్పందించి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డిసిఓ నీరజ,జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యవాణి,బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత,మెప్మా పీడీ రేణుక జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య,జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటరమణ, సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

### టిపిఎస్‌లతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పై సమీక్ష

వరంగల్ ప్రతినిధి అక్టోబర్28 మేజర్ న్యూస్(సూర్య): ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై సోమవారం ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలకు అనుగుణంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన జరగాలని టి పి ఎస్ లు వారి పరిధి లోని వార్డు అధికారులకు ఆయా వార్డుల వారిగా విభజన చేసి దరఖాస్తులను అందజేసి రోజు వారీ దరఖాస్తుల పరిశీలన లక్ష్యాలను చేరుకునేలా చూడాలని కమిషనర్ టి పి ఎస్ లను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా,ఎస్ ఈలు ప్రవీణ్ చంద్ర రాజయ్య సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి, హెచ్ ఓ రమేష్ బయలజిస్ట్ మాధవ రెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి సి పి రవీంద్ర డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు .



# ఎండు గంజాయి పట్టివేత

నల్లబెల్లి అక్టోబర్ (28) మేజర్ న్యూస్ నల్లబెల్లి మండలం రుద్ర గూడెం గ్రామ శివారులో ఎండు గంజాయి పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై ప్రశాంత్ బాబు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే రుద్రగుడెం ఎన్ హెచ్365 రోడ్డుపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ కారు పోలీస్ వాహనమును చూసి కారును నడుపుతున్నవ్యక్తి దిగి పారిపోవుచుండగా, అనుమానం వచ్చి ఎస్సై వాహనము తనిఖీ చేయగా కారులో ఓ వ్యక్తి వెనుక డిక్కీలో టేపుతో చుట్టబడి ఉన్న ప్యాకెట్లను గమనించిన పోలీసులు అతనిని అడగగా అతను ఎండు గంజాయి అని చెప్పాడు, వెంటనే అదుపులోకి తీసుకొని, గ్రామీణ సీఐ సాయి రమణ ఆధ్వర్యంలో విచారించగా తన పేరు మనతోష్ దే, తండ్రి: సుబోద్ చంద్ర దే , మల్కన్ గిరి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం. అని సెంట్రింగ్ పని చేస్తూ జీవనం గడుపుతున్నానని మద్యం, గంజాయి త్రాగటం, చెడు అలవాట్ల కు బానిసై డబ్బులు సరిపోక తొందరగా ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యం తో శ్యామల దేవ్, తండ్రి; జితేందర్, గ్రామం: మలబరం, మండలం, మల్కన్ గిరి, జిల్లా, ఒడిస్సా రాష్ట్రం. డబ్బులకు ఇబ్బంది అవుతుందని అని చెప్పగా, అతను గంజాయి కొనడం అమ్మడం. చేద్దామని నిర్ణయించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము సీలేరు కూ వెళ్లి గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి ప్యాకెట్లను




కొనుగోలు చేశామని, సోమవారం రోజు భద్రాచలం నుండి ఏటూరు నాగారం మీదుగా వరంగల్ కు వయా ములుగు నుండి నర్సంపేట మీదుగా వరంగల్ కు వెళ్లి అట్టి గంజాయిని అమ్ముతామని అన్నారు. గంజాయి బరువు 24.069 కేజీలు ఉండగా దీని మొత్తం విలువ. 6,17,250/- రూపాయలు ఉంటుంది. అతని వద్ద నుండి కారు ఫోన్ స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో , పోలీస్ సిబ్బంది వేణు, సురేష్ , రమేష్ పాల్గొన్నారు ఎస్ఐ ప్రశాంత్ బాబు అన్నారు.





# అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### మలకపల్లి లో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ధర్మసాగర్ అక్టోబర్ 28 (మేజర్ న్యూస్): అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలను బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి లోని అంగన్వాడీ 1, 2 కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యనభ్యసిస్తున్న చిన్నారులు వివరాలు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలను ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా నేర్చుకున్న అంశాలను చిన్నారులు చెప్పగా కలెక్టర్ అభినందనలు తెలిపారు. బాలింతలు గర్భిణులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో రోజువారి కార్యక్రమాలను గురించి చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్లు వివరించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల సంఖ్య పెంచాలని, పూర్వ



ప్రాథమిక పాఠశాల కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విశ్వజ, పోషణ అభియాన్ డిసి సుమలత, సూపర్వైజర్లు ఝాన్సీ,స్వరూప, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించండి

### జీడబ్ల్యూఎంసి కమీషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

వరంగల్ ప్రతినిధి అక్టోబర్28 మేజర్ న్యూస్(సూర్య): ప్రజావాణి (గ్రీవెన్స్) ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్16, హెల్త్ సానిటేషన్10,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)07,టౌన్ ప్లానింగ్42,మంచినీటి సరఫరా02 రాగ మొత్తం 77 ఫిర్యాదులు వచ్చాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈలు ప్రవీణ్ చంద్ర రాజయ్య సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి, హెచ్ ఓ రమేష్ బయలజిస్ట్ మాధవ రెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి సి పి రవీంద్ర డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు .



## వయో వృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపద

### సీనియర్ సిటిజన్స్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ను మంచిగా చూసుకోవడం పిల్లల భాద్యత

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి అక్టోబర్28 మేజర్ న్యూస్(సూర్య): వయో వృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపదని వారిని వృద్ధాప్యంలో మంచిగా చూసుకోవడం పిల్లలు భాద్యత గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన వయో వృద్ధుల సంక్షేమ చట్టం 2007 మరియు నిబంధనలు 2011పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వయో వృద్ధుల అభ్యున్నతికి,వారి సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేస్తూ జిల్లాలో వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సమర్ధ అమలుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 2007లో ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణకు చట్టం అమల్లోకి తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు.వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. వయో వృద్ధుల సమస్యల పరిష్కారార్ధం జిల్లా యంత్రాగం విశేష కృషి చేసి వారికి చేదోడు వాదోడుగా నిలవాలని సూచించారు.సీనియర్ సిటిజన్స్, తమ హక్కులపై అవగాహన కల్గి ఉండేలా సీనియర్ సిటిజన్స్



చట్టంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉందన్నారు.ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు.సీనియర్ సిటిజన్స్ చట్టంపై వచ్చే కేసులను సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా రాష్ట్ర సమన్వయకర్త శ్యామ్ చట్టం,భిన్నమైన వృద్ధుల సమస్యలను సెక్షన్స్ ప్రకారం అమలు పై పూర్తి అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి , జడ్పీ సీఈఓ రాంరెడ్డి , సంబంధిత విభాగాల జిల్లా అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి, సిబ్బంది, జిల్లా సీనియర్ సిటిజన్స్ కమిటీ మెంబెర్స్, జిల్లాలోని పలు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

### వీలైనంత తొందరలో సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) గ్రీవెన్స్ లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.గ్రీవెన్స్ లో మొత్తం 38 దరఖాస్తు లు వచ్చాయని అందులో పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామ మత్స్య కార్మిక కుటుంబానికి చెందిన గంట కవిత తన భర్త ప్రభాకర్ ప్రమాదవశాత్తూ మరణించాడని,తన భర్త వల్మిడిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నాడని,తన కుటుంబ పోషణ భారంగా మారడంతో ప్రభుత్వం ద్వారా





రావాల్సిన ఇన్సూరెన్స్ డబ్బులను ఇప్పించి, అదే సహకార సంఘంలో సభ్యత్వం ఇప్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. రాజవరం గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన బైరగోని రాజేశ్వరి తన భర్త లక్ష్మయ్య 2020 వ సంవత్సరంలో మరణించాడని, తనకి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు.శాతపురం గ్రామం పాలకుర్తి మండలానికి చెందిన బైరెల్లి శ్రీను తన కుమార్తె లాస్య కి సాంఘిక సంక్షేమ హాస్టల్ పాలకుర్తి లో 7వ తరగతి చదవడానికి సీటు ఇప్పించాలని కలెక్టర్ కి కోరారు.వంగాలపల్లి గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన వీరవరం రాజిరెడ్డి బిల్డింగ్ పర్మిషన్ టీ.ఎస్. బి.పాస్( తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం) కొరకు అప్లై చేసుకున్నారు. దానిని పరిశీలించి పర్మిషన్ ఇప్పించవలసిందిగా కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ 2 సుశీల, ఆర్ డి ఓ లు వెంకన్న,కొమురయ్య, కలెక్టరెట్ ఏ.ఓ మన్సూరి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగస్తులకు డిఏలు ప్రకటించాలి




పర్వతగిరి ( అక్టోబర్ 28) సూర్య న్యూస్: రాష్ట్రంలోని అన్ని రంగాలలోని ఉద్యోగస్తులకు , ఉపాధ్యాయులకు అందరికీ ఐదు డిఏలు ప్రకటించాలని పర్వతగిరి మండల తాహసిల్దారు కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటరమణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్ కుమార్ మరియు మండల అధ్యక్షులు ఆనంద్ మోహన్ మండల ప్రధాన కార్యదర్శి జూలపల్లి విజయ భాస్కర రావు గారు ఇతర ఉపాధ్యాయులు మండల తాహసిల్ కార్యాలయంలో మెమొరండం సమర్పించనైనది.

# పాత మగ్దుంపురంలో వైద్య శిబిరం

### దోమల మందు పిచికారి



చెన్నారావుపేట అక్టోబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాత మగ్దుంపురం గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వర పిడితులకు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది దయాకుమారి, సురేందర్, సార్య, పుష్ప, ఆశా కార్యకర్తలు వసుమతి, శ్రీలత, గ్రామ పంచాయతీ సిబ్బంది సాంబయ్య, కుమార్, రాజు పాల్గొన్నారు.

# చిలకమ్మ కుటుంబానికి స్వర్గం రవి ఆర్థిక సాయం



కమలాపూర్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి పద్మశాలి కులస్తు రాలైనా అంచే చిలకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గం రవి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం పరిచిన స్వర్గం రవి 5 వేల రూపాయల నగదును పద్మశాలి కులస్తుల తరపున కుటుంబ సభ్యులకు అందజేశారు.నిరుపేద కుటుంబాలకు పద్మశాలి కుల సంఘం తరపున అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రెండు రాధిక రమేష్, పద్మశాలి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్,ఉపాధ్యక్షులు దాసి శంకరయ్య, సభ్యుడు పులికంటి ప్రభాకర్, పేరాల నరసింహస్వామి,చేరాల రమేష్, పేరాల రమణయ్య, చేరాల నరసయ్య, కోట పున్నం చందర్,అంచే సాంబయ్య, కోట రాజు పాల్గొన్నారు.



### హనుమకొండ బ్రాంచ్ ముందు

# ఎల్ఐసి ఏజెంట్ల మహాధర్నా



హసన్పర్తి, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): జీవిత బీమా సంస్థ ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం సోమవారం హనుమకొండ ఎల్ఐసి బ్రాంచ్ ముందు భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో ఏజెంట్లు మహాధర్నా కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లియాఫీ యూనియన్ నాయకులు హాజరై మాట్లాడారు. ఎల్ఐసి పాలసీదారులకు బోనస్ పెంచాలని, క్లా బ్యాక్ విధానాన్ని రద్దు చేయాలని, ఏజెంట్లకు గ్రాడ్యూటీని పెంచాలని కోరారు. పాలసీలపై జిఎస్టి నీ రద్దు చేయాలని, ఏజెంట్లకు టార్మ ఇన్సూరెన్స్ ను 69 నుంచి 75 సంవత్సరాలకు పెంచాలని, ఏజెంట్ అందరికీ హెల్త్ కార్డు లిమిట్ ను పెంచాలని యజమాన్యం ని డిమాండ్ చేశారు. సమస్యలను సత్వరమే పరిష్కరించనిచో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని నాయకులు హెచ్చరించారు. నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లియాఫీ నాయకులు కుసుమ సత్యనారాయణ, వాసిరెడ్డి అప్పారావు, రాచకొండ వెంకటేశ్వర్లు, కాలే యాదగిరి, మేకల కేదారి, కూన మొగిలి, బెజ్జంకి ఉపేంద్రం, లింగాల చిత్తరంజన్, గుర్రం సారంగపాణి, నక్క కుమారస్వామి, సాయికుమార్, పి ఎస్ ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి పురస్కారం 2024 అవార్డు అందుకున్న బరిగెల వెంకన్న



పర్వతగిరి(, అక్టోబర్ 28): జేబి కల్చరల్ ఆర్ట్ సొసైటీ, వరంగల్ వారి ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఓరుగల్లు జానపద స్వరాల జల్లు' గంధర్వులు, కీ శే కునుమల్ల. శంకర్ (వరంగల్ శంకరన్న) ధీకొండ సారంగపాణి గర్నయాదిలో కళాకారులకు, ప్రముఖులకు అభినందన, అవార్డుల, సన్మాన పురస్కారం పద్మ శ్రీ డాక్టర్ నేరేళ్ళ వేణు మాధవ్ కళాప్రాంగణం హన్మకొండ యందు కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రం చెందిన జానపద, ఉద్యమ, సామాజిక చైతన్య గీతాల గాయకుడు బరిగెల వెంకటేశ్వర్లు (వెంకన్న)కు కళారంగలపై దాదాపు 30 సంవత్సరాల అనుభవం ఉన్న విషయాన్ని గుర్తించి కీర్తి పురస్కారం 2024 అవార్డుకు ఎంపిక చేసి ఈ అవార్డును జానపద, సీనీగేయ, ఉద్యమ, సామాజిక రచయిత జిల్లా పేరునే ఇంటిపేరుగా మార్చుకున్న వరంగల్ శీనన్న, జానపద, బలగం సీనిమాకు సీనీ గేయాలందించిన కాశర్ల శ్యామ్ , తెలంగాణ క్రాంతి దల్ వ్యవస్థాపకులు, సీనీ చేయు గాయకులు నీరటి ప్రణయ్ కుమార్, జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ వరంగల్ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ హరిత చేతుల మీదుగా శాలువాతో సత్కరించి మెమోంటోతో అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ గాయకు, అవార్డు గ్రహీతలు, జానపద, నృత్యాల కళాకారులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.





# అనారోగ్యంతో తహసిల్దార్ కార్యాలయం ఆఫీస్ సబార్డినేట్ మృతి

### నివాళులర్పించిన తహసిల్దార్ ఫణి కుమార్



చెన్నారావుపేట అక్టోబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): అనా రో గ్యంతో బాధపడుతూ తహ సిల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న కొరివి వెంకన్న (57) సోమవా రం మృతి చెం దాడు. మహబూ బాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్య పురం గ్రామానికి చెందిన వెంకన్న గత 9 సం వత్సరాల పాటు తహసిల్దార్ కార్యాలయంలో నైట్ వాచ్ మెన్ గా పనిచేశాడు. గత నాలుగు నెలల క్రితమే ఆఫీస్ సబార్డినేట్ గా పదోన్నతి రావడంతో తహసిల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడికి భార్య కనకలక్ష్మి, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. ఆఫీస్ సబార్డినేట్ వెంకన్న మృతి చెందడంతో తహసి ల్దార్ ఫణి కుమార్ అతని మృతదేహంపై పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిం చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ. 20వేలను అందజేశారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ అంజద్ ఖాన్, రికార్డ్ అసిస్టెంట్ కోటి, ఆఫీస్ సబార్డినేట్ నరసయ్య, తదితరులు ఉన్నారు.

# కష్ట కాలంలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటాం

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్



మంగపేట, అక్టోబర్ 28, సూర్య(మేజర్ న్యూస్): కష్ట కాలంలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ అన్నారు. మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు బోడ శివ నానమ్మా బోడ గౌరమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం జరిగిన దశ దిన కర్మలకు మండల యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మురుకుట్ల నరేందర్ హాజరై మృతు రాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారికి మనోధైర్యం కల్పించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బాడిశ ఆదినరాయణ, ఐ ఎన్ టి సి మండల అధ్యక్షుడు పుల్లూరు తిరుపతి, మండల ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు బోడ జయరాజు, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బసారికారి నాగార్జున, కబ్బాక లక్ష్మణ్, ఎడ్ల నరేష్, మూగల చంటి, ఎల్పి కిరణ్, గద్దల సాయి, బిల్పాటి నరేష్, చిరంజీవి, బిక్షపతి, సీనియర్ నాయకులు రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం.. మరొకరికి ప్రాణదానం

## ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

నర్సంపేట అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య):రక్త దానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు.సోమవారం పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పోలీస్ ఆధ్వర్యంలో సిటీజన్ క్లబ్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ రవీందర్ మాట్లాడారు.ఈనెల 31 వరకు పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రోజుకో కార్యక్రమంనిర్వహిస్తామని,ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాన్ని కాపాడాలని ఏసిపి కిరణ్ కుమార్ ,పట్టణ సీఐ రమణమూర్తి లు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలా ల ఎస్ ఐ, ఏ ఎస్ ఐ, కానిస్టేబుళ్ళు,సిబ్బంది పాల్గొన్నారు. రక్త దాతలను అభినందించిన ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ 30 సార్లు రక్తదానం చేశా :





నాయిని సతీష్ పట్టణానికి చెందిన మున్సిపల్ సిబ్బంది నాయిని సతీష్ ఇప్పటి వరకు 30 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. అయినా ఇప్పటి వరకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాలేదని,ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. ఇదీ 26 వ సారి : రాజశేఖర్ పట్టణానికి చెందిన ఏయస్ఆర్ సేవ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ 26 వ సారి రక్తదానం చేసినట్లు తెలిపారు.వీరిని,రక్తదానం చేసిన అందరినీ ఈ సందర్భంగా వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ,ఏసిపి కిరణ్ కుమార్,పట్టణ సీఐ రమణమూర్తి లు అభినందించారు.





# అజెందర్ ముదిరాజ్ కుటుంబాన్ని ఆదుకుందాం

### పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

చెన్నారావుపేట అక్టోబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిరబోయిన అజెందర్ (35) రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు.మృతుడు అజెందర్, భార్య శ్రావణి లకు ఇద్దరు పిల్లలు అంజలి(12),వరుణ్ (11) సంవత్సరాలు ఉన్నారు. వీరికి నివసించడానికి ఇల్లు జాగ లేకపోవడంతో కుటుంబం సాగడానికి నర్సంపేటలో గత 4 సం రాలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.గత రెండు రోజులుగా చాతి నొప్పి ఉన్న కూడా కుటుంబం సాగడానికి కూలి పనులకు వెళ్ళేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం 5 గంలకే చాతి నొప్పి ఎక్కువ కావడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అజెందర్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త ,సంఘ సేవకులు మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, గ్రామస్తులు అజెందర్ ముదిరాజ్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇల్లు లేని అజెందర్ కుటుంబాన్ని గ్రామస్తులు, కులస్తులు మిత్రులు ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రభుత్వం తరుపున తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీర బోయిన బిక్షపతి,



చెలకలపెల్లి పెద్ద వీరస్వామి, ఈర్ల రమేష్, ఎదురబోయిన సంతోష్, సాంబయ్య, నిమ్మనబోయిన రాజు, రమేష్, చెలకలపెల్లి వీరస్వామి, పులి చేరాలు, కొక్కు లింగయ్య, చింతకింది ఐలయ్య, పులి బిక్షపతి, రుద్రు రాజు, కాసాని కట్టయ్య, మెరుగు బాబు, ఐలుమల్లు, బండారి రాంబాబు, కృష్ణ,ఐలయ్య, అందె వెంకట్రాములు, గణపతి రెడ్డి, కొక్కు మొగిలి, గొడిశాల అశోక్ ,సార సాంబయ్య, సదయ్య , నరసింహస్వామి నవీన్, శ్రీనులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని అజెందర్ ముదిరాజ్ కు నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



టేకుమట్ల అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని దుబ్యాల గ్రామంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్నట్లు ఎస్సై జి ప్రసాద్ తెలిపారు. పై అధికారుల ఆదేశానుసారం మండలంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా దుబ్యాల గ్రామంలో రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో ఇసుక ట్రాక్టర్ పట్టు పడిందని, టీఎస్ 25 0519 ఇంజన్, టీఎస్ 25 0520 గల నెంబర్ గల ట్రాక్టర్ను అదుపులోకి తీసుకొని ట్రాక్టర్ డ్రైవర్ శ్రీపతి అభిలాష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి ప్రసాద్ తెలిపారు.

## తాడ్వాయి మండల తాహసిల్దారుగా గిరిబాబు



తాడ్వాయి అక్టోబర్ 28మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి తాహసిల్దారుగా గిరిబాబు సోమ వారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన తోట రవీందర్ మంగపేట తాహ సిల్దార్ గా బదిలీపై వెళ్లడంతో ఈ పోస్ట్ ఖాళీ ఏర్పడింది. దీనితో మహబూబాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న గిరిబాబు తాహసిల్దారుగా పదోన్నతి పై తాడువాయి తాసిల్దార్ గా వచ్చారు. పదవి బాధ్యతలు చేపట్టిన నూతన తాహసిల్దార్ గిరి బాబుకు రెవెన్యూ సిబ్బంది, రాజకీయ పార్టీ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.తాహసిల్దార్ రవీందర్, ఆర్ ఐ సాంబయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షునికి ఆహ్వాన పత్రిక అందజేసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు



వర్ధన్నపేట, 28 అక్టోబర్(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా )కార్యాలయం ఈ నెల 30న ప్రారంభించనున్న సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ , బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్₹ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, ట్రెజరరీ పిట్టల భాస్కర్, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,ప్రచార సమన్వయకర్త పసునూరి మురళి,కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల లకు బకాయి పడ్డ డిఏలను అందించాలి

## డిమాండ్ లను తీర్చనట్లయితే ధర్మాగ్రహాదీక్ష చేపడుతాం
### టిపియూఎస్ ఉపాధ్యాయుల డిమాండ్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 28 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆద్వర్యంలో బకాయి పడ్డ నాలుగు డిఏ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సోమవారం తహస్దీర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ-కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సోమవారం రాష్ట కమిటి పిలుపు మేరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం టిపియయస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రదాన కార్యదర్శి సల్లగోండ పద్మాకర్ రెడ్డి, ఆకుల శేఖర్ సంయుక్తంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సి రిపోర్ట్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి తెప్పించుకొని అమలు చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావల్సిన పెండింగ్ లో ఉన్ననాలుగు డిఎ లు ఈ-కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచిన ఆర్థికపరమైన ఎలాంటి ప్రయోజనాలు మా ఉపాధ్యాయులకు కలగలేదని అవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందిచనట్లేయితే దశల వారిగా ఉద్యమ కార్యచరణ చేస్తామన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అదికారలోకి వచ్చి ఉపాధ్యాయుల పాలీట శాపంగా మారిందన్నారు. బకాయి పడ్డ నాలుగు డిఎ లను, ఈ-కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేసి తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ ప్రధానకార్యదర్శి పిఆర్ సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకొని 22 నంబర్ 2024 వరకు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో 23 నవంబర్ 2024 రోజున హైదరాబాద్ నందు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుయస్) ఆద్వర్యంలో ధర్మాగ్రహాదీక్ష చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) నాయకులు కొండపర్తి సదయ్య, నల్ల రాజిరెడ్డి, నూకల శ్యాంప్రసాద్, గోనె రవీందర్, ఎడ్ల సంపత్, వాంకుడోతు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా గీసుగొండ కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరగొని రాజ్ కుమార్, అల్లం మర్రెడ్డి, మాదాసి రాంబాబు,వెల్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జల్దీ దరఖాస్తు చేసుకోవాలి
### -ఎంఆర్ ఓ తోట రవీందర్



మంగపేట, అక్టోబర్ 28, సూర్య(మేజర్ న్యూస్):నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జల్దీ దరఖాస్తు చేసుకోవాలని మంగపేట నూతన తహశీల్దారు తోట రవీందర్ అన్నారు. సోమవారం కార్యాలయంలో మండలంలోని టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించగా తహశీల్దార్ తోట రవీందర్ హాజరై మాట్లాడుతూ టీచర్లు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకొనుటకు నవంబర్ 6 చివరి తేది అని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని టీచర్లు అందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జబ్బారు మల్లేశ్వర్ రావు, ఇంచార్జ్ ఎంఈఓ మేనక మరియు మండలంలోని టీచర్లు మరియు తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులకు డిఏ బకాయిలు చెల్లించాలి

### తహశీల్దార్ కి వినతి పత్రం అందజేత

చిట్యాల అక్టోబర్ 28 మేజర్ న్యూస్: ఉపా ధ్యాయ ఉద్యోగులకు ఇచ్చే పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ హేమ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కానుగుల రఘుపతి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలు, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, పిఆర్సి రిపోర్ట్ వెంటనే ప్రకటించాలని, త్రీ వన్ సెవెన్ సమస్యను వెంటనే సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపగాని భాస్కర్, జిల్లా గౌరవ అధ్యక్షులు మారబోయిన మహేందర్, మండల గౌరవ అధ్యక్షులు శ్రీరాం రఘుపతి, జిల్లా బాధ్యులు బుర్ర సదయ్య, ఏదుల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఆల్ స్టయిల్స్ కరాటే మాస్టర్ అసోసియేషన్ సెమినార్ క్యాంపు





భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా ఆల్ స్టయిల్స్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమినార్ క్యాంపు నిర్వహించినట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటే శ్రీనివాస్ ( మాదాసి ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సెమినార్ క్యాంపులో జిల్లాలోని కరాటే, కుంగ్ ఫూ, టైక్వాండో తదితర అకాడమీల మాస్టర్లు 15 మంది హాజరైనట్లు తెలిపారు. ప్రతి మాస్టర్ ను, వారి ఆరట్స్ ను గౌరవించాలనే ఉద్దేశ్యంతో సెమినార్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం మాస్టర్ లు తాము నేర్చుకున్న మార్షల్ ఆరట్స్ మెలకువలు ఇతర మాస్టర్లకు శిక్షణ ఇవ్వగా అందరు సాధన చేస్తూ ఇతర మార్షల్ ఆరట్స్ తెలుసుకున్నారు. జిల్లాలో మార్షల్ ఆరట్స్ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామ గ్రామానికి మార్షల్ ఆరట్స్ ను తీసుకెళ్లి ఆరట్స్ యొక్క ప్రాధాన్యత తెలియజేసి క్రీడాకారులను తయారు చేయాలని సెమినార్ లో చర్చించినట్లు ఈ సందర్భంగా మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే, కుంగ్ ఫూ, టైక్వాండో సీనియర్ మాస్టర్ లు కె మహేష్, కె దిలీప్, అశోక్, శ్రీధర్, తిరుపతి, చందు, కుమారస్వామి, భీంరాజు, శ్యామ్, రాజబాపు, రజినీకాంత్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ పి మంథని నియోజక వర్గ అధ్యక్షుడిగా బొడ్డు రాజబాబు



కాటారం, అక్టోబర్ 28, మేజర్ సూర్య న్యూస్:బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గం అధ్యక్షుడిగా కాటారం మండలం కేంద్రానికి చెందిన బొడ్డు రాజబాబు నియమితులయ్యారు. పార్టీ ఆదేశాల మేరకు పెద్ద పల్లి జిల్లా ఇంచార్జ్ వరికిల్లా మల్లేష్, జిల్లా అధ్యక్షులు ఇరికిల్లా రాజా నర్సయ్య, కోశాధికారి నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, నియోజకవర్గ ఇన్చార్జ జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. నియామక సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి బహుజన్ సమాజ్ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తూ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను గ్రామ గ్రామనా విస్తరింపాచేస్తూ బడుగు బలహీన అనగారిన వర్గాలకు పార్టీని చేరువ చేయడంలో బొడ్డు రాజబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని, బొడ్డు రాజబాబు చేసిన కృషి ని గుర్తిస్తూ ఆయన ను మంథని నియోజకవర్గం అధ్యక్షునిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బొడ్డు రాజబాబు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో బీఎస్పీ పార్టీని ఈ ప్రాంతంలో బలోపేతం చేయడానికి ఎల్లవేళల కృషి చేస్తానని తెలిపారు.

## స్నేహితురాలి కుటుంబానికి చేయూత



చిట్యాల, అక్టోబర్ 28 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని వెంకటరావుపల్లి(సి) గ్రామానికి చెందిన మూగల చంద్రయ్య తీవ్ర అనారోగ్యంతో గత కొంత కాలంగా బాధ పడుతున్నాడు. నిరుపేద కుటుంబమైన చంద్రయ్యకు ఇద్దరు కూతుర్లు. చంద్రయ్య అనారోగ్య ఖర్చుల బారం, ఇద్దరి కూతుర్ల భారం పడింది. పెద్ద కూతురు రమ ఆమె తోటి పదవ తరగతి 2006 బ్యాచ్ ఇంటర్, డిగ్రీ మిత్రులు, కలిసి రూ.18 వేల ఆర్థిక సాయంను సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. స్నేహితురాలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్ల శ్రీనివాస రెడ్డి, పిట్టల రాణి, గోల్కొండ మీనా, లక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు దరఖాస్తు చేసుకోవాలి

### ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సమావేశం

### తాహసిల్దార్ గిరిబాబు



తాడ్వాయి అక్టోబర్ 28,మేజర్ న్యూస్ సూర్య: నల్గొండ,ఖమ్మం,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు దరఖాస్తు చేసుకోవాలని నూతన తహశీల్దారు గిరిబాబు అన్నారు.సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టీచర్లు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకొనుటకు నవంబర్ 6 చివరి తేది అని దీనిని దృష్టిలో పెట్టుకొని టీచర్లు అందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, ఉపాధ్యాయులు నారాయణ రావు, పాపారావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టా హక్కుల సాధనకై రైతులు సన్నద్ధం కావాలి

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసంపల్లి బాబు



చెన్నారావుపేట అక్టోబర్ 28 (సూర్య మేజర్ న్యూస్): పట్టా హక్కుల సాధనకై రైతులు సన్నద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసంపల్లి బాబు అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ శాఖా మహాసభ బిల్లా భూపాల్ రెడ్డి అధ్యక్షత సోమవారం జరిగింది.ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసంపల్లి బాబు,మండల శాఖ కార్యదర్శి నమిండ్ల స్వామి, పర్వతగిరి మండల శాఖ బాధ్యులు యాకూబ్, మండల శాఖ కార్యవర్గ సభ్యురాలు మొగులోజు శారద, భూక్య సమ్మయ్య నాయక్,ఉప్పరపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పరికి మధుకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఈసంపల్లి బాబు మాట్లాడుతూ పాపయ్యపేట గ్రామంలో భూ సమస్యలు చాలా ఉన్నాయని వాటిపై పట్టాహక్కుల సాధనకై రైతులు పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు. అట్లాగే ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను నిరంతర ప్రక్రియగా అంటూ ప్రభుత్వం విఫలమైందన్నారు. రుణమాఫీ ఇప్పటివరకు పూర్తిగా జరగలేదని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదన్నారు. వాటికి వ్యతిరేకంగా పోరాడాలని డిమాండ్ చేశారు. జాతీయ, అంతర్జాతీయ విధానంలో మతోన్మాదానికి కేంద్ర ప్రభుత్వం దృష్టి పెడుతుందని తెలిపారు. అట్టి వాటిని ఖండించాలని డిమాండ్ చేశారు. గ్రామ కార్యదర్శి అబ్బదాసి అశోక్ మాట్లాడుతూ ప్రొఫైల్ గురించి తెలిపారు.గ్రామంలో సర్వే నెంబర్ 133/127 గురించి తెలిపారు. గ్రామంలో 132/2 లో గల భూముల పై రైతులు పట్టా హక్కుల కోసం ఇబ్బందులు పడుతున్నా రని, సుద్దరేవుల ఆనకట్ట వద్ద రాకపోకల సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ యానాదుల వారికి సెంటు వ్యవసాయ భూమి కూడా లేదని అట్టివారిని వ్యవసాయ కార్మికులుగా గుర్తించి వారిని ఆదుకోవాలని కోరారు. అనంతరం గ్రామ మహాసభలో నూతన కార్యదర్శిగా తిరిగి అబ్బదాసి అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోమొగిలి జనార్దన్ రెడ్డి,చీనూరి యాకయ్య, చీనూరి యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులను రాష్ట్ర సాదకులుగా గుర్తించాలి

### 250 గజాల ఇంటి స్థలంతో పాటు హామీలు అమలు చేయాలి

### టియూఎఫ్ ఫోరం జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య



భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఉద్యమ కారులను రాష్ట్ర సాదకులుగా గుర్తించి ఎన్నికల మానిఫేస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టియూఎఫ్ ఫోరం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నెరవేర్చి ఉద్యమకారులకు బంధువుగా మారాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులతో పాటు పెన్షన్లు సంక్షేమ పథకాల్లో 10 శాతం వాటను కేటాయించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉద్యమ కారులను రాష్ట్ర సాదకులుగా గుర్తించి గౌరవించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జార్ఖండ్ రాష్ట్ర తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమ అమరవీరులను, ఉద్యమ కారులకు పెన్షన్లు, బస్, ట్రైన్ పాసులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపరాజు సాంభలక్ష్మి, ప్రదాన కార్యదర్శి ఎద్దు పుష్పలత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాపెల్లి శారద,నాయకురాళ్లు జంబోజు పద్మావతి, బొమ్మె రాజేశ్వరి, ప్రసన్న, ఐలక్క, రజీత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ. అక్టోబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబానికి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దామా రాజు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ఒక్కొక్కరు రూ వెయ్యి చొప్పున విరాళాలు సేకరించి మొత్తం 20 వేల లను రాజు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి సాంబయ్య, వైస్ ప్రెసిడెంట్ బొంగు బిక్షపతి, కోశాధికారి మార్క కమలాకర్, సభ్యులు పాల్గొన్నారు.

## నోవా గ్రూప్ ఉత్పాదనలపై అవగాహన సదస్సు



నల్లబెల్లి అక్టోబర్ (28) మేజర్ న్యూస్ నల్లబెల్లి మండలం ఒల్లె నరసయ్య పల్లె గ్రామంలో నోవా గ్రూప్ కంపెనీ నూతనంగా ఉత్పాదన చేసిన నోవా సూపర్ లావా 4జి, సూపర్ లవ 5జి,అటామిక్ పవర్, నోవాఫుల్ ఫిల్, నోవ నోమోర్ మందు పైన చిట్యాల చిన్న ఉపేందర్ రెడ్డి మిరప పంట ఆవరణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మిరప పంటలో వచ్చు కీటకాలు తెల్ల దోమ ,పచ్చ దోమ, పచ్చ పురుగు, లద్దె పురుగు, తిప్స్, మైట్స్ పూర్తిగా నివారించి మొక్క రోగ నిరోధక శక్తి నీ పెంచడానికి నోవా గ్రూప్ ఉత్పాదనలు ఉపయోగపడతాయి. అన్నారు. నోవా సూపర్ లవ 4జి పిచికారి చేసిన ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మిరప పంటలో కింది ముడత, పై ముడత, పచ్చ పురుగు, లద్దే పురుగు, తెగుళ్లను పూర్తిగా నివారించిందని ఈ మందు వాడడం వల్ల అధిక పూత పక్క కొమ్మలు వచ్చాయి అని ఇలా రావడం వలన రైతులు మిరప పంటలో అధికా దిగుబడులు పొందవచ్చుఅన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఆఫీసర్ రవీందర్, ట్రైనింగ్ ఆఫీసర్ సాకేత్ రెడ్డి, స్థానిక డీలర్లు, గొల్లపల్లె, మామిళ్ల వీరయ్యపల్లి, వేదనగర్, గాంధీనగర్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండో సారి ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా చిల్ల నిరంజన్ ఎన్నిక

### -టిజెయూ జిల్లా అధ్యక్షుడు పంతం సురేందర్



దంతాలపల్లి అక్టోబర్ 28(సూర్య మేజర్ న్యూస్ )నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నికదంతాలపల్లి మండలంలోని ప్రింట్ మరియుఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం టీజేఏ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ముఖ్య అతిథి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జర్నలిస్టుల అందరి సమక్షంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిల్ల నిరంజన్, గౌరవ అధ్యక్షులు గుల్ల గట్టు దాసు, పంతం సురేందర్, ప్రధానకార్యదర్శిగా, ఉడుగుల ఐలేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న,కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, గౌరవ సలహాదారు భూపతి కాశయ్య,కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ మాట్లాడుతూ రిపోర్టర్లు అందరూ ఐక్యమత్యం తో ఉన్నప్పుడు మాత్రమే మన సంఘం అభివృద్ధి జరిగి,మన హక్కుల కోసము పోరాడి సాధించుకోవచ్చు అని అన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిజేశారు అలాగే జర్నలిస్ట సమస్యలపై నిరంతరం పోరాడుతు,కలం కార్మికులందరికి న్యాయం చేకూరేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఐజేయు జిల్లా నాయకులు ఏ.అశోక్, కృష్ణ, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, పాల్గొన్నారు.

## తొర్రూర్ డిఎస్పిగా టి క్రిష్ణకిషోర్



**తొర్రూర్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)**తొర్రుర్ డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐ పి. ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసినారు డిఎస్పీ గా టీ. క్రిష్ణ కిషోర్ గతంలో వనపర్తి డిఎస్పీ గా విధులు నిర్వహించి తొర్రూర్ డి ఎస్ పి గా పదవి బాధ్యత లు తీసుకొన్నారు.

## విధిగా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి

### ఎస్ ఐ మురళీధర్ రాజ్



కేసముద్రం,అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): దీపావళి పర్వదినం పురస్కరించుకొని కేసముద్రం మండల కేంద్రంలో బాణాసంచా షాపులు నిర్వహించే వ్యక్తులు విధిగా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.సోమవారం ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడు తూ.. పోలీసుల అనుమతి తీసుకోకుండా బాణాసంచా షాపులు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గ్రామాలలో చిన్న చిన్న క్రాకర్స్ షాపులు పెట్టేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# గౌరీశంకర వైభవంలో వనిత క్లబ్‌కు అవార్డుల పంట



తొర్రూర్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ పట్టణం లోని రామ ఉపేందర్ గార్డెన్ లో ఆదివారం జరిగిన గౌరీశంకర వైభవం లో తొర్రూర్ వనిత క్లబ్ సేవా కార్యక్రమా ల కు ఏడు విభాగాల లో ఏడు అవార్డు లు వరించినాయి. వాసవి క్లబ్ పొద్దుటూరి గౌరీశంకర్ వైబవం కార్యక్రమం లో ఏడు అవార్డుల ను తొర్రూర్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు దారం గాయత్రి సెక్రటరి మాడుగుల శివజ్యోతి ట్రేజెరర్ వనమాల మాధవి మరియు క్లబ్ సభ్యుల సమక్షం లో అవార్డు ల ను అందుకొన్నారు.మునుముందు కూడా మరిన్ని అవార్డులు సేవా కార్యక్రమం క్రమాలు కొనసాగించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ రిజియన్ చైర్మన్ గౌరీశంకర్ వనిత క్లబ్ కమిటీని కోరినారు. వేడుక లో వనిత క్లబ్ వారి బతుకమ్మ ప్రత్యేక ఆకర్షనియం గా నిలిచినది.




# సమస్యల వలయంలో సాంఘిక సంక్షేమ వసతి గృహం








**- పై కప్పు పెచ్చులుడిపడుతున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**

**- శిథిలావస్థలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహానికి నూతన భవనం నిర్మించాలి**

**- నూతన భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించకపోతే డీఎస్ఏ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**- ఉప్పుల శివ డీఎస్ఏ హనుమకొండ జిల్లా కన్వీనర్**

కమలాపూర్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ సూర్య :హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలోని బాలికల సంక్షేమ వసతి గృహాన్ని సోమవారం డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పుల శివ మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ హాస్టల్ ప్రస్తుతం శిథిలావస్థలో ఉందని హాస్టల్ కిటికీల నుండి పాములు లోపలికి వస్తున్న కనీసం కిటికీల కి జాళిలు కూడా పెట్టించకపోవడం సిగ్గుచేటన్నారు. బాత్ రూం లకు డోర్ లు లేకపోవడంతో విద్యార్థులు తమ స్నేహితుల ఇంటికి వెళ్లి స్నానం చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వసతి గృహం ఆవరణలో రెండు బోర్లు ఉన్న అధికారుల నిర్లక్ష్యంతో అవి పనిచేయకుండా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఏ సమయంలో పై కప్పు పెచ్చులుడి తమ పైన పడతాయో అని భయాందోళన మధ్య జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నూతన వసతి గృహాన్ని నిర్మించాలని డిమాండ్ చేసారు. వెంటనే విద్యార్థినులను అద్దె భవనంలోకి మార్చి అదే స్థలంలో నూతన భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో విద్యార్థులు పక్షాన డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, గణేష్, శివ పాల్గొన్నారు.

# పేదల గుడిసెలను క్రమబద్ధీకరించాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):పేదలు నిర్మించుకున్న గుడిసెలను క్రమబద్ధికరించి ప్రభుత్వం వెంటనే పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారంకురవి శివారులోని గుడిసె వాసుల సమావేశం లో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న పేదలకు రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదని హితవు పలికారు.సిపిఐ ఆధ్వర్యంలో సంవత్సర క్రితం పేదలు తిర్లాపురం రెవిన్యూ శివారు అసైన్మెంట్ భూమిలో వేసుకున్న ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించి పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని కోరారు.అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లను,రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందేలా గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర



సమ్మయ్య కన్నె వెంకన్న, కూర్యాల వీరన్న, మధు, మల్లమ్మ,అచ్చమ్మ జానకి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ డిఏ,పిఆర్సి బిల్లులను వెంటనే విడుదల చేయాలి



ఇనుగుర్తి, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలానికి చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పెండింగ్ లో ఉన్న డి.ఎ,పిఆర్సి బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ సోమవారం టిపియూఎస్ ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసయ్య చారి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన 4డిఎ బిల్లులు,కమిటీల పేరుతో సంవత్సరాలపాటు కాలయాపన చేస్తున్న పిఆర్సి బిల్లులు అదేవిధంగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లుల సమస్యలను పరిష్కరించి వెంటనే వాటిని విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ మండల అధ్యక్షులు సామల రమేష్,జిల్లా కోశాధికారి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులుగా మచ్చ సురేష్



తొర్రూర్ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికలు సోమవారం ఛాంబర్ కార్యాలయం లో ఉత్కంట గా కొనసాగినాయి.. మొత్తం 395 వ్యాపార ఓటర్ల కు గాను 372 పోలయ్యాయాని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ తెలిపారు. ఈ ఎన్నికలు ఉదయం 7గం. లకు ప్రారంభం అయి 1గం. ముగిసాయి. మధ్యాహ్నాం ఓట్ల లెక్కింపు ను కమిటీ బాధ్యులు చేపట్టారు. అధ్యక్ష పదవికి బిజ్జాల అశోక్, మచ్చ సురేష్,ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హిరాధర్, చకిలేలాశోభన్ కోశాధికారి వల్లపు మధు, చిదిరాల శ్రీనివాస్ లు బరిలో నిలిచారు. ఛాంబర్ అఫ్ కామర్స్ తొర్రూర్ ఎన్నికలు సోమవారం కార్యాలయం లో ఉత్కంట గా ముగిసాయి. నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ తెలిపారు. ఈ ఎన్నికలు ఉదయం 7గం. లకు ప్రారంభం అయి 1గం. ముగిసాయి. మధ్యాహ్నాం ఓట్ల లెక్కింపు ను కమిటీ బాధ్యులు చేపట్టారు. అధ్యక్ష పదవికి బిజ్జాల అశోక్, మచ్చ సురేష్,ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హిరాధర్, చకిలేలాశోభన్ కోశాధికారి వల్లపు మధు, చిదిరాల శ్రీనివాస్ లు బరిలో నిలిచారు. అధ్యక్షులు మచ్చ.సురేష్ కు 275 బి అశోక్ 94 ఓట్లు వచ్చాయి, ప్రధాన కార్యదర్శి లుగా తల్లాడ హీరాధర్ కు 225 చకిలేలా శోభన్ కు 146,కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్ కు 228,వల్లపు మధు కు 142 ఓట్లు వచ్చాయని చెప్పారు. 2024-26 సం కు నూతన పాలకవర్గం అధ్యక్షులు మచ్చ సురేష్ ప్రధాన కార్యదర్శి గా తల్లాడ హీరాధర్,,కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్,సభ్యులు తెలిపారు. ఈఎన్నికల నిర్వహణ కమిటీ కన్వినర్ పంజాల ఉపేందర్ కమిటీ సభ్యులు ,గోపారపు .నాగేశ్వర్ రావు రేవూరి నర్సయ్య,తోట శ్రీనివాస్ సంకటాల సోమేశ్వర్ మన్నూర్ ఉమా వజనేపల్లి అనిల్ కుమార్ లు తెలిపారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించండి

### మహబూబాబాద్ ఉమెన్ సెల్ మరియు షీ టీం ఎస్సై- సునంద

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ షీ టీమ్స్ ఎస్సై సునంద మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్స్ డే పార్టీ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.ప్రఫుల్ల(ఎఫ్ఏసి)ఇన్విటేషన్ మేరకు విద్యార్థినిలకు షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమంను, ప్రెషర్స్ డే పార్టీలో భాగంగా సోమవారం విద్యార్థినిలకు మహిళల భద్రత, రక్షణ ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు డ్రగ్స్ మొత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎవరైనా ఈవ్ టీజింగ్ నకు గురైనప్పుడు ఎలా సంప్రదించాలి, పిటిషన్ ని ఏ విధంగా ఇవ్వాలి, మొదలగు వాటి గురించి అవగాహన కల్పించారు. మహిళలు మరియు బాలికలు మొబైల్లో ఫోటో మార్ఫింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సెల్ఫోన్లో ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని,






ఇటువంటి ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని, ఆన్లైన్లో వివిధ యాప్ లో మీ ఫొటోస్ పెట్టుకోవద్దు అని, దానివల్ల మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆడపిల్లల్ని లైంగికంగా వేధిస్తుంటారని కాబట్టి విద్యార్థినిలు కేవలం భవిష్యత్తు మీదనే దృష్టి పెట్టాలి తప్ప మరే ఇతర వ్యామోహాలకు ఆకర్షణలకు గురి కావద్దని షీ టీం ఎస్ఐ సునంద సూచించారు. విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల మొత్తంగా ఉండాలని, బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో, చౌరస్తాలలో, బస్టాండ్, రైల్వే స్టేషన్ ముఖ్యమైన టెంపుల్స్ ,పార్కులు ప్రాంతాలలో నిరంతరం షీ టీంలు పనిచేస్తాయని బాధితులు100 లేదా షీ టీం నెంబర్ అయినా 8712656 935, 7901142009 నెంబర్లకు కానీ ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. భరోసా కోఆర్డినేటర్ జోష్నా చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.ప్రఫుల్ల (ఎఫ్ఏసి)మరియు వారి యొక్క అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ పార్వతి మరియు రమేష్ , భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులు, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది - సిపిఎం నాయకులు

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ లోహా పెరుమాండ్లహజిగన్నాథం భవన్లో సోమవారం సీపీఎం జిల్లా కమిటీ నిర్వహించిన విలేకరుల సమావేశంలోహాముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకర వీరయ్య, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్యహాహాజరై వారు మాట్లాడుతూ గుడిసె వాసులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులు, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అధికారంలోకి రాగానే పట్టాలిస్తామని చెప్పి అక్రమ కేసులు బనాయించడం ఏంటని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్,హాసిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్,హాజిల్లా కార్యదర్శి వర్గ




సభ్యులు ఆకుల రాజు గునిగంటి రాజన్న, అల్వాల వీరయ్య, శెట్టి వెంకన్న కందునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):-పెండింగ్ ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోతే కాంగ్రెస్ ను గద్దె దించుతామని దాదాపు కిలోమీటరు మేరకు ర్యాలీ నిర్వహించి వందలాదిమందితో హోరెత్తిన నినాదాలు చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ పట్ల మధు, గుగులోతు సూర్య ప్రకాష్ హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి సందర్భంగా వారు మాట్లాడుతూ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతి బాస్, కన్వినింగ్ కమిటీ సభ్యులు బానోత్ సింహాద్రి, భూక్యా రాజేష్, గుండ్ల రాకేష్, కొలిపాక




వీరేందర్, పట్టణ నాయకులు చరణ్, బొందు,రంజిత్,అరుణ్, ప్రసాద్ కళ్యాణ్, అఖిల,అనితా విద్యార్థులు పాల్గొన్నారు.



## దోమపోటును తట్టుకునే వరి రకం కేదార్

**పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ**

**ఇండస్ కేదార్ తో నే సాధ్యం**

**ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్**

**కంపెనీకి చెందిన వరి వగడం**

**సుమారు 45బస్తాలు**

**తెగుళ్లను దోమపోటును తట్టుకునే రకం**

**కంపెనీ ప్రతినిది అల్లంనేని వాసు**







కొత్తగూడ అక్టోబర్ 28 (మేజర్ న్యూస్ (సూర్య) ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కంపెనీ హైబ్రిడ్ వరి రకం కేదార్. కొత్తగూడ మండలం మైలారం గ్రామంలోఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి హైబ్రిడ్ వరి రకం కేదార్ రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా పలు గ్రామాల నుండిమైలారం.కొత్తగూడ. గాంధీనగర్. గ్రామాల నుండి దాదాపు 90 మందికి పైగా రైతులు కేదార్ వరి వంగడం. ప్రదర్శనలో పాల్గొని వీక్షించడం జరిగింది.కేదార్ వరి రకం సాగు చేసిన మైలారం గ్రామానికి చెందిన రైతు బానోత్ సుమన్మాట్లాడుతూ ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వరి రకం కేదార్ సీడ్స్ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకొని మంచిగా ఏపుగా పెరిగి వైరస్ లను తట్టుకొని గొలుసు భారీ వస్తుంది వర్ష ప్రభాహానికి పడిపోకుండా ఉంటుంది. ముఖ్యంగా అన్ని రకాల తెగులను తట్టుకొని దిగుబడినిస్తుందని రైతు తెలిపారు సుమారు ఎకరానికి 45 బస్తాలు దిగుబడి వస్తుందని తెలిపారు కేదార్ వరి రకం ను చూసిన రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి అల్లంనేని వాసు, ఓం శ్రీ ముసలమ్మ ఫర్టిలైజర్ %ు% పెస్టిసైడ్స్ .సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ జంగాల వినయ్ కుమార్ హలవత్ సుమన్ రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం,అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి సోమవారం ఎంపీ యుపీఎస్ బేరువాడ, ఎంపీపీఎస్ వాక్య తండ, నర్సింహులగూడెం లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం 9.00 గంటలకు బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రార్ధనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి పాఠశాలలోని అన్ని తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి తెలుగు,ఇంగ్లీష్,గణితములలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులచే సమావేశం ఏర్పాటు చేసి వారికి ఎన్ఏఎస్, ఎఫ్ ఏ 1,2, సమ్మేటివ్ 1 పరీక్ష పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హాజరు శాతం పెంచాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి,ఎన్నం భాస్కర్ పాల్గొన్నారు.

# ఏకశిలా హాస్పిటల్ లో ఠాగూర్ సీనిమా రిపీట్




**డిశ్చార్జ్ అయ్యాక ట్రీట్మెంట్ యూటర్న్**

**ప్రజలు జీవితాలతో ఆడుకుంటున్న ఏకశిలా హాస్పిటల్**

**డిశ్చార్జ్ చేయమన్నా చేయకుండా**

**కాసులకు కక్కుర్తి పడ్డ వైనం**

**బిల్లు వసూళ్లకు ఏకంగా లక్ష జీతంతో**

**జనరల్ మేనేజర్ ఉద్యోగం**

**బాధితులను లీగల్ గా బెదిరిస్తున్నా**

**హాస్పిటల్ యాజమాన్యం**

హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ సూర్య:హాస్పిటల్ ను దేవాలయం గా డాక్టర్లను దేవుళ్ళుగా భావించే ఈ రోజుల్లో ప్రజల పాలిట డాక్టర్లు యముళ్లు అవుతూ హాస్పిటల్ నరక ద్వారం అవుతుందని బాధితులు లబోదిబోమంటున్నారు. మాక్సిమం ప్రజల జీవితాలను ఆదుకోవాల్సింది పోయి ఏకశిలా (మాక్సిమం కేర్) యాజమాన్యం మాక్సిమం ఆడుకుంటున్నారు. ఓ బాధితుడు తనకున్న జబ్బును నయం చేసుకోవడానికి హాస్పిటల్ కు రాగా అదే ఆసరాగా చేసుకుని యాజమాన్యం డబ్బులు దన్నుకున్న సన్నివేశం ఇది. పరిస్థితి విషమంగా ఉండటంతో నాలుగు రోజులకే డిశ్చార్జ్ రాయమని పేషెంట్ తరపున వ్యక్తులు అడిగినప్పటికీ డిశ్చార్జ్ ఇవ్వకుండా 27 రోజులు పాటు ట్రీట్మెంట్ చేసిన ఘటన హనుమకొండలోని ఏకశిలా హాస్పిటల్ లో వెలుగు చూసింది. అక్టోబర్ 19వ తారీఖున డిశ్చార్జ్ ఇచ్చిన వైద్యులు హాస్పిటల్ యజమాన్యం ఆ పద్ధతిని పాలిట యమపాశం విసురుతూ వైద్యం యూటర్న్ చేశారు. ప్రస్తుతం పేషెంట్ చనిపోగా మిగిలిన మొత్తాన్ని దాదాపు 7 లక్షలు కట్టి శవాన్ని తీసుకెళ్లండి అని దురుసుగా ప్రవర్తిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టిస్తోంది. పేషంట్ల దగ్గర డబ్బు వసూలు చేయడానికి ఆసుపత్రి యాజమాన్యం లక్ష రూపాయల జీతంతో ఏకంగా జనరల్ మేనేజర్ పోస్ట్ భర్తీచేసింది. తాను ఎం ఎ ఎల్ ఎల్ బి అంటూ లీగల్ గా వార్నింగ్ ఇస్తుంది. వచ్చిన పెద్ద మనుషులను సైతం వారు అక్కడే ఉండాలంటూ డబ్బులు కట్టిన తర్వాతే బయటకు వెళ్లాలని హుకుం జారి చేస్తుంది.



# సుఖ వ్యాధులు, క్షయ వ్యాధి నివారణపై అవగాహన సదస్సు





హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ సూర్య:యువత సుఖ వ్యాదులపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని స్నేహితులు, కుటుంబ సభ్యులకు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కలిగించాలని టి.బి హాస్పిటల్ ఐసీటీసి కౌన్సిలర్ రాపర్తి సురేష్, ఆర్.డి.ఎం.ఎం స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వర్, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ ఇక్బాల్ పాషా సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు టి.బి హాస్పిటల్, ఐ.సీ.టీ.సి, సంపూర్ణ సురక్ష కేంద్రం , ఆర్.డి.ఎం.ఎం సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఐ.ఈ.సి. కాంపెయిన్లో భాగంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధులపై అవగాహన సదస్సును కాకతీయ డిగ్రీ %ు% పీజీ కళాశాల, నక్కలగుట్ట లో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇ. రామచందర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి నాలుగు మార్గాల ద్వారా వ్యాపించవచ్చని %-% 1) సురక్షితం కాని లైంగిక సంబంధాల ద్వారా 2) కలుషితమైన సూదులు ఇంజక్షన్ల ద్వారా 3) పరీక్షించని రక్త మార్పిడిలో 4) హెచ్ఐవి ఉన్న తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు మాత్రమే అని వివరించారు. హెచ్ఐవి పేషెంట్లకు వివక్ష చూపకూడదని, వారి పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే హెచ్ఐవి ఉన్న వ్యక్తులకు ఉచిత పరీక్షలు మరియు మందులు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి భయం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సేవలను పొందవచ్చని సూచించారు. క్షయ వ్యాధి వ్యాప్తి,సుఖ వ్యాధులు చికిత్స,కండోమ్ ఉపయోగం లపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ వ్యాధుల గురించి మరింత తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నంబర్ 1097 ను సంప్రదించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఔట్రిచ్ వర్కర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్.డి.ఎం.ఎం. సంస్థ ఔట్రిచ్ వర్కర్లు ఎస్. అక్షర, అరుణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నెల్లికుదురు అక్టోబర్28 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మునగ లవీడు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో1993–94సంవత్సర పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.30 వసంతాల అనంతరం స్నేహితులందరూ కలుసుకోవడం చాలా ఆనం దంగా ఉన్నదని,ఆటపాటలతో సంబరంగ గడిపి,విద్య నేర్పిన ఉపాధ్యాయు లకు శాలువాలు కప్పి సత్కరించివారికి విద్యాబుద్ధులు నేర్పినగురువులతో అప్పటి అనుభవాలనుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గోపగాని యాకన్న,బొబ్బల నాగన్న,బత్తిని వెంకటేశ్వర్లు,బొట్టు మురళి, మెరుగు నాగేష్,కాసర్ల సాయిలు,పి సోమేశ్వరరావు,ఏ మల్లేష్,వి పుల్లయ్య, జయప్రద,ఉమ,గీత,శారద,ఝాన్సీ,శ్రీదేవి,స్వర్ణలత పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను ఇంకుడు గుంతల ద్వారా రక్షించుకుందాం

### మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మి నారాయణ



కొత్తగూడ, అక్టోబర్ 28 (మేజర్ న్యూస్ (సూర్య )భూగర్భ జలాలు పెరగా లంటే.ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసు కొని,భూ కాలుష్యం నివా రించాలని మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రం లోని గిరిజన బాలుర క్రీడా పాఠశాలలో సోమవారం జిల్లా భూగర్భ జల వన రుల శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వ్యాచ రచన, చిత్ర లేఖన, ప్రదర్శన శాల, వకృత్వ పోటీలను సోమవారం నిర్వహించారు. అనం తరం పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ నెల 29న కొత్తగూడ రైతు వేదికలో జిల్లా భూగర్భ జలవనరుల అధికారి. మండల ప్రత్యేక అధికారి వి. సురేష్ బహుమతులు అందజేస్తున్నట్లు ఎం ఈ ఓ. తెలిపారు.పోటీలు నిర్వ హించిన గైడ్ టీచర్స్ సుధా కర్, పాషామియా, పుల్సం సాంబయ్య, కృష్ణమోహన్, గట్టు వేణు, ఆగబోయిన సాగర్, కవిత, జోగ సంపత్,సీ ఆర్పీ ఉపేందర్ లు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మృతి



కేసముద్రం అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఇంటికన్నె గ్రామంలో గత రెండు రోజుల క్రితం ఇనప రాడ్ తో కొట్టుకొని, పగిలిన మద్యం సీసాతో కడుపులో పొడుచుకున్న ఓ మతిస్థిమితం లేని వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. ఎస్ ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం...అస్సాం రాష్ట్రం, శివ సాగర్ జిల్లా, అంగూరి తాలూకా,బర్భం గ్రాంట్ బేగన్ గ్రామానికి చెందిన దుక్కు ఘర్ అనే మతిస్థిమితం లేని వ్యక్తి గత రెండు రోజుల క్రితం ఇంటికన్నె గ్రామంలో తనకు తాను ఇనుప రాడ్, పగిలిన గాజు సీసాతో తీవ్రంగా గాయాలు చేసుకున్నట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన సదరు వ్యక్తిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని,ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

# అయాన్ ఇన్‌స్టిట్యూట్‌లో అమ్మాయిపై అరాచకం













**అమ్మాయి పై లైంగిక వేధింపులు, చెడుగా ప్రచారం**

**తన కూతురుకు జరిగిన వేధింపులపై ప్రశ్నించిన తండ్రి చెప్పుతో దాడి బూతు పురాణం అందుకున్న నిర్వాహకులు**

**అమ్మాయి ఆత్మహత్య తో వెలుగులోకి వచ్చిన ఘటన**

**అయాన్ ఇన్‌స్టిట్యూట్‌కు తాళాలు వేసిన యాజమాన్యం**

**న్యాయం కోసం రోడ్డెక్కిన నిరుద్యోగులు**

**పరారీలో నిందితుడు, ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్28 మేజర్ న్యూస్(సూర్య)బతుకు దెరువు కోసం ఉపాధి చూసుకొని తన పని తాను చేసుకుంటున్న క్రమంలో ఓ అమ్మాయి పై ఇన్స్టిట్యూట్ నిర్వాహకుడు లైంగిక వేధింపులకు పాల్పడి, అతని మాట విననందుకు ఆమె పై చెడుగా ప్రచారం చేసి పరువుతీశాడు. తన కన్న కూతుర పై జరిగిన అవమానం భరించలేక అమ్మాయి తండ్రి ప్రశ్నించినందుకు చెప్పుతో దాడి బూతు పురాణం తిట్టిన సంఘటన అమ్మాయి ఆత్మహత్య తో అలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మామునూర్, బొల్లికుంట లోని అయాన్ ఇన్స్టిట్యూట్ లో శ్యామల అనే అమ్మాయి గత కోంత కాలంగా కోచింగ్ తిసుకుంటూ అదే కోచింగ్ సెంటర్ లో ప్యాకల్టిగా పని చేస్తుంది. ఈ నేపథ్యంలో ఇన్స్టిట్యూట్ నిర్వాహకుడు అన్వర్ అనే వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడుతూ, అమ్మాయి పై చెడుగా ప్రచారం చేసినట్టు పలువురు తెలిపారు. అంతటి తో ఆగకుండా జీతం ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, మానసికంగా,లైంగికగా వేధించి బెదిరింపులకు గురిచేసినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఇట్టి విషయాన్ని తన తండ్రికి తెలపడంతో గత మూడు రోజుల క్రితం తన తండ్రి తో పాటు అమ్మాయి ఇన్స్టిట్యూట్ కు చేరుకొని యజమాన్యాన్ని నిలదీశారు. ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకోగా కోప దృక్కులైన ఇన్స్టిట్యూట్ యజమాని,అన్వర్ అమ్మాయి తండ్రిపై చెప్పుతో దాడి చేసి బూతు పురాణం చేసినట్టు పేర్కొన్నారు.దీంతో అమ్మాయి ఖమ్మం నివాసి కావడంతో అక్కడ పోలిస్ స్టేషన్ లో సదరు ఇన్స్టిట్యూట్ యజమానిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.మరుసటి రోజు మనోవేదనకు గుర్రై ఆదివారం నాగార్జున సాగర్ లో దూకి సూసైడ్ చేసుకున్నట్లు అరోపిస్తున్నారు.అమ్మాయి సూసైడ్ సంఘటన తెలియడంతో నిందితుడు అన్వర్ పరారీ లో ఉండగా,యాజమాన్యం వారు అయాన్ ఇన్స్టిట్యూట్ కు తాళాలు వేయడం జరిగింది.దింతో ఇన్స్టిట్యూట్ లో కోచింగ్ తెలుసుకున్న నిరుద్యోగులు కోప దృక్కులై అయాన్ ఇన్స్టిట్యూట్ ఆవరణ లో పెద్ద ఎత్తున న్యాయం కోసం ధర్నా చేపట్టారు.ఇంక జరిగిన సంఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జాతీయ స్థాయి సెపక్ థాక్రాపోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు




కురవి అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):హైదరాబాద్ లో జరిగిన సెపక్ థాక్రా, సీనియర్స్,సబ్ జూనియర్స్ , పోటీల్లో కురవి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సీనియర్స్ విభాగం వి.దీక్ష,సబ్ జూనియర్స్ విభాగంలో బి స్వప్న,జి.సాత్విక, జి.దీపిక ,ఎం.సాయిమానస,బి.హరిణి లు ఎంపికయ్యారని హెచ్ ఎం బి.బాబు తెలిపారు.ఎంపికైన విద్యార్థులు కలకత్తా,కేరళలలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల పిడి పిఇటి లు బి.సుశీల,పి.డి.పి.అనిల్ లనుఉపాధ్యాయ బృందం అభినందించారు.కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ.ఎమ్.సునిత,ఏ.అమర్ సింగ్,సి.హెచ్.రవి,బిమంగిలాల్,జి. ధర్మ,బి.శ్రీను, వి.బాలరాజు, గోవర్ధన్,ఏఎన్ ఎం నాగమణి, తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణికులను కాపాడిన,రైల్వే కార్మికులకు అండగా నిలబడి అవార్డు వచ్చేలా కృషిచేసిన ఎన్ ఎఫ్ ఐ ఆర్ &సంఘ్ జోనల్ జనరల్ సెక్రెటరీ డా"మర్రి రాఘవయ్య.



హర్షం వ్యక్తం చేస్తున్న కార్మికులు.

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ లో ఇటీవలే భారీ వర్షం కారణంగా తల్లపూసపల్లి,కేశముద్రం మధ్యలో కొట్టుకపోయినా ట్రాక్ ను గుర్తించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన విషయం అందరికీ తెలిసిందే ఇదే విషయం పట్ల జిఎం అవార్డు వచ్చే విషయం లో మాకు అన్యాయం జరిగింది.దినికి కారణం మజ్దూర్ యూనియన్ నాయకులు, స్థానిక అధికారులను మేనేజ్ చేసి, మాకు కాకుండా వేరే కొంతమందికి ఇప్పిచ్చారంటూ ఆవేదనతో వరంగల్ బ్రాంచ్ సంఘ్ సెక్రటరీ బాలాజీ నాయక్ తో' చెప్పుకున్నారు.వెంటనే కార్మికులతో కలిసి డివిజన్ సెక్రెటరీ ప్రభు రాజ్ గారి,దృష్టికి తీసుకెళ్లగా,సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయ్ సంఘ్ డా"మర్రి రాఘవయ్య వద్దకు వచ్చి కార్మికులు,వారి ఆవేదనను మొరపెట్టుకున్నారు.వెంటనే అధికారులతో మాట్లాడి, సరైన విచారణ చేపట్టి తమ ప్రాణాలను లెక్కచేయకుండా నైట్ డ్యూటి మరియు కష్టపడ్డా ప్రతి ఒక్కరికి అవార్డ్ వచ్చేలా చెయ్యాలని,అధికారులతో మాట్లాడడం జరిగింది.మీకు ఎల్లప్పుడు సంఘ్ అండగా ఉంటుందని సరైన వాళ్లకు అవార్డు వచ్చే వరకు ఫైట్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. విచారణ చేపట్టిన రైల్వే అధికారులు,ఆరోజు విధుల్లో ఉండి కష్టపడ్డ వారికి అవార్డు కేటాయించి నట్టు లెటర్ రిలీజ్ చేయడం తో. కార్మికులు సంతోషంతో జై జై రాఘవయ్య అంటూ నినాదాలతో హోరెత్తించారు.కార్మికులకు అన్యాయం జరగకుండా అండగా ఉన్నటువంటి సౌత్ సెంటర్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ బాటలో మేమంతా అంటూ డా"మర్రి రాఘవయ్య గారికి,డివిస్ ప్రభు రాజు గారికి,రుణపడి ఉంటామని చెపుతూ,మా ప్రతి సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తున్న వరంగల్ బ్రాంచ్ సంఘ్ సెక్రటరీ బాలాజీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎల్ఆర్ఎస్ ప్లాట్ల కార్యక్రమంపై అధికారులకు శిక్షణ



దుగ్గొండి అక్టోబర్ 28( మేజర్ న్యూస్):ఎల్ఆర్ఎస్ ప్లాట్ల రెగ్యులరైజేషన్ కార్యక్రమం పట్ల దుగ్గొండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అరుంధతి మాట్లాడుతూ దుగ్గొండి మండలంలోని గ్రామాల్లో ఎల్ ఆర్ ఎస్ ప్లాట్ లను పరిశీలించి రెగ్యులర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ టీంలో ఇరిగేషన్ ఏఈ సుష్మ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని వివరించారు.మొదటగా చాపలబండ గ్రామంలో సర్వే ప్రారంభం చేస్తామని చెప్పారు. మండలంలోని చలపర్తి,చాపలబండ,తొగర్రాయి, దుగ్గొండి,గిర్నిబావి, మధిర మందపల్లి, మల్లంపల్లి,మహమ్మదాపురం,మందపల్లి, నాచినపల్లి, తిమ్మంపేట గ్రామాల్లో మొత్తం 1414 అప్లికేషన్లు ఉన్నాయని అవి గ్రామాల వారిగా పరిశీలిస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

**మిషన్ భగీరథ, బోరింగ్స్ రిపేర్ పట్ల శిక్షణ.**

మిషన్ భగీరథ, బోరింగ్ రిపేర్ల పట్ల దుగ్గొండి మండలం పరిధిలోని మల్టీపర్పస్ వర్కర్లకు ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.సోమవారం వాటికి నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తకాగా వారికి సర్టిఫికెట్లు అందజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి, మిషన్ భగీరథ డిఈ మంగ్య నాయక్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మండల పంచాయత్ అధికారి శ్రీధర్ గౌడ్ ,మల్టీపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రొఫైల్ యుడైస్ ప్లస్‌లో పూర్తి చేయాలి



## జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ స్టాటిస్టికల్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్28,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, పాఠశాల చాగల్లు ప్రాథమిక పాఠశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాల అలాగే తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి యుడైస్ ప్లస్ లో ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులది జనరల్ ప్రొఫైల్ ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ 100 శాతం ప్రతి రోజు పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల అటెండెన్స్ ప్రతిరోజు ఉదయం 10:30 లోపు జిల్లా విద్యాశాఖకు పంపియాలని ఈ విషయంపైజిల్లా కలెక్టర్ ప్రతిరోజు మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ఉపాధ్యాయులు సకాలంలో అటెండెన్స్ పంపించాలని కోరారు, అలాగే విద్యార్థిని విద్యార్థులకు అపార్ కార్డులు జనరేట్ చేయడం ఉంటుందన్నారు. కావున, ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థుల ఆధార్ కార్డు, విద్యార్థి నమోదు రిజిస్టర్లు వివరాలు ఒకేలా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సదా మోహన్, సోమనారాయణ, రామకృష్ణ , కృత మూర్తి,ఎమ్మార్సీ సిబ్బంది గిరి, సునీత, లవన్, జ్యోతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# డీ ఏ,పీఆర్సీ పెండింగ్ బిల్లుల సమస్యను తక్షణం పరిష్కరించాలి

## తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



కేసముద్రం,అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్రశాఖ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలోని తహసీల్దారు లకు వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో భాగంగా సోమవారం కేసముద్రం మండల తపస్ శాఖ ఆధ్వర్యం లో కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయం లో ఆర్ ఐ బాబు కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తపస్ మానుకోట ఉపాధ్యక్షులు వోమ సంతోష్ , కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు మండల రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ఉపాధ్యాయులు వెలమల భాస్కర్ రావు,నర్సయ్య పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వీల్ చైర్ వితరణ



తొర్రూరు అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ మండలం లోని హరిపిరాల గ్రామం లోని అన్న తమ్ములు పుట్టుకతోనే వైకల్యం బారిన పడి నడవలేక అవస్థలు పడుతున్న అన్నాదమ్ములకు ఓ దాత వీల్ చైర్లు అందించి మానవత్వం చాటుకున్నాడు. అన్నదమ్ములు అరుణ్, అరవింద్ లు వైకల్యంతో నడవలేని పరిస్థితుల్లో దైనందిన కార్యక్రమాలు నిర్వహించేందుకు అవస్థలు పడుతున్నారు. వారి అవస్థలను గమనించిన గ్రామస్తులు కొరవి మండలానికి చెందిన సామాజిక కార్యకర్త రఘుకు దివ్యాంగుల పరిస్థితిని వివరించారు. స్పందించిన రఘు జర్మనీలో ఉండే కిషోర్ ను సంప్రదించి ఆయన చేయూతతో వీల్ చైర్లు సమకూర్చాడు. సోమవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో దివ్యాంగులకు వీల్ చైర్లు వితరణ చేశాడు. రఘు స్పందించిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింత మల్ల యాకన్న, సురేష్, అనిల్, యాకన్న, రాజేష్, గౌస్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రెడ్డి సంఘం పాలకవర్గం



దుగ్గొండి. అక్టోబర్ 28 (మేజర్ న్యూస్): మండలంలోని చాపల బండ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యుడు రేవూరి జనార్ధన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని గ్రామానికి చెందిన రెడ్డి సంఘం పాలకవర్గం సోమవారం పరామర్శించి, మృతునికి ఘన నివాళి అర్పించారు.మృతుని కుమారుడు రేవూరి వెంకటరెడ్డి, మృతుని భార్య సౌందర్యాలకు సంఘం తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుడి పెల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు ఆరే వీరారెడ్డి, తోకల ఆది రెడ్డి,తోకల తిరుపతిరెడ్డి,ఎడెల్లి అశోక్ రెడ్డి, ఆరె భాస్కర్ రెడ్డి, తోకల రామ్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి,ఆరె రాజిరెడ్డి పాల్గొన్నారు.

## కేసముద్రం మార్కెట్లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న**

**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి వినతి పత్రం అందజేత**



కేసముద్రం,అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల రైతు సంఘం,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లోని పత్తి యార్డును సందర్శించారు. అనంతరం రైతు సంఘం నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ.. అకాల వర్షాలతో ఈ ఏడాది పత్తి దిగుబడి చాలా తగ్గిపోయిందన్నారు. మార్కెట్ సెలవు రోజులలో బయట కొనుగోల్లు ఎక్కువయ్యాయని, దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర దక్కకుండా నష్టపోతున్నారని అన్నారు.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి పత్తి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్తినేని పాపారావు, అల్పుగొండ సావిత్ర, నీరుటి జలంధర్, చంద వెంకన్న,సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్



కేసముద్రం, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పబ్బతి వెంకటయ్య (75) మృతిచెందగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి సోమవారం వెంకటయ్య పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే మురళి నాయక్ వెంట డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బండారు దయాకర్,తండ వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు,కందాల కృష్ణమూర్తి తోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## ఎమ్‌జిఎమ్‌లో ఫుడ్ క్యాంటిన్ తనిఖీ చేసిన అధికారులు



వరంగల్ ప్రతినిధి అక్టోబర్28 మేజర్ న్యూస్(సూర్య) సోమవారం ఎమ్‌జిఎమ్‌లో ఉన్న డైట్ క్యాంటీన్ ను మెడికల్ సూపరింటెండెంట్ మురళి తో కలిసి సంబంధిత పర్యవేక్షణ అధికారుల పరిశీలించారు.తనికీ లో భాగంగా కొన్ని అహర ముడి పదార్థాల ను సేకరించారు. పదార్థాల నాణ్యత కోసం నమునాలను పరిక్ష నిమిత్తం రాష్ట్ర అహర ప్రయోగశాల హైదరాబాద్ కు పంపించామని తెలిపారు.అలాగే కాకతీయ మెడికల్ కళాశాల బాయ్స్%డ%గల్స్, యూజి మరియు పీజీ విద్యార్థుల మెనేజ్ మెస్ లను తనికి చేయడం జరిగింది.ఈ తనికి లో వంట గదులు,స్టార్ రూం లు,అహర ముడి పదార్థాలు,త్రాగు నీటి వద్ద అపరిశుభ్రత గా ఉన్నవని గుర్తించారు.తక్షణమే సంబంధిత నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు.అనంతరం వంట చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉండే ప్రాంతంలో చేయాలనీ నిర్వాహకులకు సూచించారు.అలాగే ఇలాంటి సంఘటన పునరావృత్తం కాకుండా చూసుకోవాలని తెలిపారు.ఒకవేళ ఇలాంటి సంఘటన జరుగుతే ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని పర్యవేక్షణ అధికారులు,మెడికల్ అధికారులు తెలియజేశారు.



## అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటరుగా నమోదు చేయించుకోవాలి



**పిఆర్‌టియుటిఎస్**

**జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ**

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్(సూర్య): రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటరు గా నమోదు చేసుకోవాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ కోరారు మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూలి, అన్ని మేనేజ్మెంట్ లోని ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలన్నింటిని పిఆర్టియు పరిష్కరిస్తుందని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో మంచి ఫిట్మెంట్ తో కూడిన పిఆర్సీ రావడానికి ,కేజీబీవీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ రావడానికి పిఆర్టియు కృషి చేస్తుందని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలో నూతన టైం టేబుల్ వల్ల ఏర్పడిన సమస్య ,డైట్ చార్జీల ,కాస్మోటిక్ చార్జీల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా పిఆర్టియు కృషి చేస్తుందని ఆయన అన్నారు. గురుకుల ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, 010 ద్వారా వేతనాలు, ఇప్పిస్తుందని ఆయన అన్నారు, ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఈ ప్రాంత వాసి అయినటువంటి పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి పి ఆర్ టి యు వ్యవస్థాపకులైన శ్యామల యాదగిరి గారి పురిటి గడ్డ రుణం తీర్చుకోవాలన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, గవర్నమెంటు మెడికల్ కళాశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ,మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ లలో, ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బి.గీత , కళ్లెం వెంకటరెడ్డి, గుగులోత్ హల్య నాయక్, కళ్లెం లక్ష్మారెడ్డి, మండల బాధ్యులు భూక్యా రామోజీ నాయక్, కాపరబోయిన సుజాత ,మండల బాధ్యులు నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమ నాయకుడు ఎర్రబెల్లి



మొగుళ్లపల్లి అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండల కేంద్రంతో పాటు నవాబ్ పేట గ్రామాల మధ్య ఉన్న తుమ్మ చెట్లను తన సొంత ఖర్చులతో జెసిబి తో తొలగించారుఎర్రబెల్లి పున్నాం చందర్రావు , సోమవారం రైతుల కోరిక మేరకు నవాబుపేట మొగులపల్లి మధ్య మార్గంలో ఉన్న తుమ్మ చెట్లను తొలగించి వేశారు. ఎవరు ఏమన్నా ప్రజా సంక్షేమ మే తన లక్ష్యమని ఎర్రబెల్లి పు న్నం చందర్రావు పేర్కొన్నారు. రానున్న కాలంలో కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆదుకొని సేవ చేస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంట వనం తిరుపతి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారిని కలిసిన టి.ఎస్ గెజిటెడ్ ఆఫీసర్స్



వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమ నేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు బదిలీపై జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి డి. మురలీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో వీరు సిరికల్చర్ శాఖ అధికారిగా హనుమకొండ జిల్లాలో పనిచేసి హైదరాబాదు కు పదోన్నతి పై వెళ్లారు, తదనంతరం హనుమకొండ జిల్లాకు భదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, అన్వర్ట్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, సంతోష్ కుమార్, రఘుపతి రెడ్డి, సాయిరాజ్ మరియు విక్రమ్ లు హాజరు అయ్యారు.

# అసంఘటిత కార్మికుల ను మోసం చేస్తే ఊరుకోము







### లేబర్ ఇన్సూరెన్స్ లను ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చే ప్రయత్నం 1996 చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న ప్రభుత్వాలు

### బిఎన్అర్ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న

వరంగల్ ప్రతిపిధి అక్టోబర్28 మేజర్ న్యూస్(సూర్య)అసంఘటిత కార్మికుల ను మోసం చేయాలని చూస్తున్న ప్రభుత్వాల వైకరిని చూస్తూ ఊరుకోమని భవన నిర్మాణ రంగాల కార్మిక నాయకులు కామల్ల ఐలన్న అన్నారు.సోమవారం వరంగల్ జిల్లా వేదిక గా జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్ అద్వర్యంలో చేపట్టిన బిఎన్అర కేఎస్ ఎనిమిదోవ మహాసభ కు ముఖ్య అతిదిగా పాల్గొన్న కామల్ల ఐలన్న మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికులు జరుగుతున్న అన్యాయాన్ని కార్మికుల కు క్లుప్తంగా వివరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ను మోసం చేయాలని చూస్తున్నాయి అన్నారు.నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలా రాయాలని చూసాయన్నారు.ఇప్పుడు లేబర్ ఇన్సూరెన్స్ లను ప్రైవేట్ కంపెనీలకు అప్పచెప్పి మొత్తానికి కార్మిక శాఖ ను నిర్వీర్యం చేసి కార్మికుల జీవితాలను ఆగం చేసే పనిలో ఉన్న ప్రభుత్వాల కు బుద్ధి చెప్పి కాపాడుకొవాలని ఐలన్న పిలుపునిచ్చారు.1996 చట్టాన్ని పక్కనపెట్టి వేల్ఫేర్ బోర్డు ను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ఇంతవరకు వెల్ఫేర్ బోర్డు కు చైర్మన్ నియమించడం లేదని ప్రభుత్వాల కుట్రలను కార్మికుల కు తెలిపారు.ఇప్పటికైన కార్మికులందరూ ఏకమై కార్మిక హక్కులు సాదించి నిజమైన కార్మికులు పథకాలు పొందలన్నారు.అలాగే వరంగల్,ములుగు జిల్లా మండల కమిటీలను సభ ముఖంగా ప్రకటించారు.అనంతరం రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్, ములుగు జిల్లా ఇంచార్జి వేములకోండ సంపత్ మాట్లాడుతూ తన జీవితాన్ని దారా పోసి నిస్వార్థంగా కార్మికుల కోసం శ్రమిస్తున్న కామల్ల ఐలన్న స్థాపించిన బిఎన్అర్ కేఎస్ సంఘానికి ప్రతి కార్మికుడు చేరి బలపర్చాలని కోరారు.అలాగే మహాసభకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలీ,పంకెర్ల కుమారస్వామి,బిక్షపతి,అంకమ్,కృష్ణ,నరసింహ,సాధిక్ గౌస్,శ్రీనివాస్,వెంకన్న,కుమార్ రవి,శంకర్,పాపన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల ఫారం19 పై అవగాహన



ఏటూరు నాగారం. అక్టోబర్ 28. మేజర్ న్యూస్ సూర్య ఎమ్మెల్సీ ఉపాధ్యాయుల ఎన్నికలపై సోమవారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల అధికారులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బూత్ ఆఫీసర్లతో ఫారం. 19 స్వీకరణ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఫారం. 19 స్వీకరణ అంశంపై అన్ని వివరాలు బూత్ ఆఫీసర్ల వద్ద తీసుకొని, ఫారం 19 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు తమ తోటి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి ఎమ్మెల్సీ టీచర్ ఎన్నికలు 2024 నిర్వహణలో పాల్గొనాలని అదికారులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ టీచర్ ఎన్నికలపై అనేక అంశాలపై సుదీర్ఘంగా ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన ఎన్నికల నియమ నిబంధనలు తదితర అంశాలపై ఉపాధ్యాయుల సమావేశంలో సుధీర్ఘంగా అవగాహన కల్పించారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల తహసిల్దార్ గుర్రం జగదీశ్వర్ , ఎంఈఓ కొయ్యడ మల్లయ్య. రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిక్కుల కిరణ్ కుమార్.
ఇతర శాఖల అధికారులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు, ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్సీ టీచర్ ఎన్నికలపై అవగాహన కల్పించారు.

# బీజేపీ నాయకులకు దమ్ముంటే

# 50 వేల కోట్లు అప్పు తీసుకురావాలి

### గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించింది

### ప్రధాని మోడీ మన రాష్ట్రానికి చేసిందేమీ లేదు

### నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తా

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 28,మేజర్ న్యూస్(సూర్య): బీజేపీ నాయకులకు దమ్ముంటే రాష్ట్రభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం నుంచి 50 వేల కోట్లు అప్పుతీసుకురావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లాచి ల్ఫూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, వెంకటాద్రి పేట గ్రామములో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతులకు న్యాయం జరుగుతోందన్నారు రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో వారికి అనేక సంక్షేమ ఫలాలు అందనున్నాయని తెలిపారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బీ గ్రేడ్ 2,300, సన్నరకానికి అదనంగా 500 బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిందన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంలోపే 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. డిసెంబర్ 9 సోనియాగాంధీ పుట్టిన రోజు వరకు 31 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని పేర్కొన్నారు. రైతులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరారు. 2 లక్షల పైన పంట రుణాలు తీసుకున్న వారికి, రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని దానికి కావలసిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం తయారు చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తూ రైతులకు అండగా నిలుస్తుంటేబీఆర్ఎస్, బిజెపి పార్టీలు పనిగట్టుకుని కాంగ్రెస్ పార్టీ పై దాడులు చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. విభజన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిజెపి నాయకులు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్ కోసం ఏనాడూ కృషి చేయకుండా ఇప్పుడు ఏం ముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంపై ప్రజలపై బిజెపి నాయకులకు ఏమాత్రం ప్రేమ ఉన్న రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి 50 వేల కోట్లు తీసుకొచ్చి అప్పుడు మాట్లాడా లని డిమాండ్ చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి,పీఏసిఎస్ ఛైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య,చిల్పూర్ గుట్ట మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మాజీ సర్పంచులు చల్లా రాజమహేందర్ రెడ్డి,కందుల రఘుపతి,ఏవో నజీర్,ఇంచార్జ్ డీపీఎం కవిత,ఏపీఎం రమేష్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు,గ్రామైక్య సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## విద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

### అడిషనల్ డిసిపి శోభన్ కుమార్

చిట్యాల, అక్టోబర్ 28 మేజర్ న్యూస్: పుల్ల వంశస్తులు విద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అడిషనల్ డిసిపి పుల్ల శోభన్ కుమార్, రిటైర్డ్ డిఎస్పీ సంజీవ్ రావు లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సి)లో పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పుల్ల వంశస్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ కుమార్, సంజీవ్ రావు లు మాట్లాడుతూ పుల్ల వంశస్తులు సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందక పోవడం బాధాకరమన్నారు. విద్య యందు దృష్టి పెట్టక పోవడం వల్లనే వెనుక బడి ఉండటానికి మూల కారణమని తెలిపారు. చదువడంతో భవిష్యత్ లో ఉద్యోగాలతో పాటు వివిధ రంగాలలో అభివృద్ధి చెందుతామని చెప్పారు. సమస్య లు ఉంటే సహకారం అందిస్తామని అన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కావద్దని చెప్పారు. నవంబర్ 15 న ఉప్పుల గ్రామంలో జరుగే పుల్ల వంశస్థుల ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి అదిక సంఖ్యలో హాజరు కావాలని అన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ టీచర్ పుల్ల ఎడ్వర్డ్, అడ్వకేట్ పుల్ల రాజు కుమార్, కార్మిక నాయకుడు పుల్ల రమేష్, పుల్ల శాంతి కుమార్, వసతి గృహం వార్డెన్ పుల్ల సాంబయ్య, అంబేద్కర్ వాది పుల్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్ సాగర్, నాయకులు పుల్ల అశోక్, పుల్ల రవితేజ, పుల్ల ప్రతాప్, సమ్మయ్య, శైలేందర్, అశోక్, సదయ్య, ప్రదీప్, సుమన్, పాల్గొన్నారు.




## విశ్వబ్రాహ్మణ అర్చక పౌరోహిత సంఘం కమిటీ ఎన్నిక



చిట్యాల, అక్టోబర్ 28 మేజర్ న్యూస్: చిట్యాల, టేకుమట్ల మండలాల విశ్వబ్రాహ్మణ అర్చక పౌరోహిత సంఘం కమిటీని ఎన్నుకున్నారు. సోమ వారం మండల కేంద్రంలో రెండు మండలాలలోని విశ్వబ్రాహ్మణ పౌరోహితులు సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కల్వచర్ల కృష్ణమాచార్యులు, ఉపాధ్యక్షులు నూతి సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి మొగుళోజు శివకుమార్, ప్రచార కార్యదర్శి బలబత్తుల రాజే శ్వరాచార్యులు, కోశాధికారి పోలజు అఖిలాచార్యులు, ప్రధాన సలహా దారులు మి యాపురం రమేష్ చార్యులు, సలహాదారులు పెండ్యాల ప్రభాకరాచార్యులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు కల్వచర్ల కృష్ణమాచార్య లు మాట్లాడుతూ ఎన్నికైన రెండు మండలాలలో వివిధ గ్రామాలలోని పౌరోహితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.